# రిపోర్టర్లు కావలెను

పత్రిక ప్రారంభించిన అతి స్వల్ప కాలంలోనే అత్యధిక మంది పాఠకుల మన్ననలు పొందుతూ ముందుకు దూసుకెళ్తున్న క్విక్ టుడే దినపత్రికలో పనిచేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుంచి రిపోర్టర్లు కావలెను

అనుభవం ఉన్నవారికి మాత్రమే ప్రాధాన్యం

EDITOR: G.BUCHI REDDY
8125972476

క్విక్ టుడే QUICK TODAY తెలుగు దినపత్రిక



quicktodaynews.com    RNI NO : TELTEL/2023/86487

# క్విక్ టుడే

QUICK TODAY తెలుగు దినపత్రిక

| మల్కాజిగిరి | సంపుటి : 3 | సంచిక : 253 | ఆదివారం | 21-06- 2026 | వెల: 3 రూ./- | పేజీలు : 8 |
|---|---|---|---|---|---|---|
| MALKAJGIRI | Volume: 3 | Issue: 253 | Sunday | 21-06- 2026 | Price: ₹3/- | Pages: 8 |





# ఢిల్లీలో కాక్రోచ్ హైటెన్షన్

**జంతర్ మంతర్ వద్ద మరోమారు ఆందోళనకు దిగిన కాక్రోచ్ జనతా పార్టీ**

**కేంద్ర విద్యా మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్**




**న్యూఢిల్లీ, జూన్20:**
ఢిల్లీలో హైటెన్షన్ నెలకొంది. జంతర్ మంతర్ వద్ద జరుగుతున్న కాక్రోచ్ జనతా పార్టీ(సీజేపీ)' ఆందోళనల్లో ఉద్రిక్తత నెలకొంది. నీట్ పేపర్ లీక్, కేంద్ర విద్యా మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలనే డిమాండ్లతో పెద్ద ఎత్తున ఆందోళన

మిగతా 2లో

## బండి భగీరథ్‌కు
# మధ్యంతర బెయిల్

**వారం రోజులపాటు మంజూరు చేసిన మల్కాజిగిరి కోర్టు**



**హైదరాబాద్, జూన్20(క్విక్ టుడే న్యూస్):**
కేంద్ర మంత్రి, బీజేపీ సీనియర్ నాయకుడు బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్‌కు న్యాయస్థానంలో ఉపశమనం లభించింది. ఓ యువతిపై లైంగిక దాడి కేసులో అరెస్ట్ చంచల్‌గూడ జైల్లో రిమాండ్‌లో ఉన్న భగీరథ్‌కు మల్కాజ్‌గిరి కోర్టు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. ఈ కేసులో గత కొన్ని రోజులుగా భగీరథ్ జైలు జీవితం అనుభవిస్తున్నాడు. తాజాగా ఇంజనీరింగ్ పరీక్షల

మిగతా 2లో



## రెండ్రోజులు
# ఢిల్లీలోనే ఉంటా

**రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను కలుద్దాం రండి**

**మెట్రో రైల్ ఫేజ్-2 ఎల్అండ్‌టీ ఫైనాన్సింగ్‌పై చర్చిద్దాం**

**సమస్య పరిష్కారానికి కృషి చేద్దాం**

**కిషన్ రెడ్డికి బహిరంగ లేఖ రాసిన సీఎం రేవంత్**

**హైదరాబాద్, జూన్20(క్విక్ టుడే న్యూస్):**
హైదరాబాద్ మెట్రో రైలు రెండోదశ పొడిగింపు అంశంపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరో బహిరంగ లేఖ రాశారు. మెట్రో పెండింగ్ అంశాల పరిష్కారానికి జోక్యం చేసుకోవాలని కిషన్ రెడ్డిని సీఎం రేవంత్ కోరారు. ఈ సందర్భంగా హైదరాబాద్ మెట్రో విస్తరణకు కేంద్రం సహకారం కావాలని అన్నారు. మెట్రో ఫేజ్`2, ఎల్ అండి టి ఫైనాన్సింగ్‌పై చర్చకు సమావేశం ఏర్పాటు చేయాలని కేంద్రమంత్రికి సీఎం విజ్ఞప్తి చేశారు. జూన్ 22, 23 తేదీల్లో తాను ఢిల్లీలో ఉంటానని, రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌తో భేటీకి సమయం కేటాయించాలని సీఎం రేవంత్ కోరారు. ఇద్దరం కలిసి రైల్వే మంత్రిని కలుద్దామని ప్రతిపాదించారు.
సంబంధిత ఒప్పందాల పత్రాలతో సమావేశానికి హాజరవు తానని ముఖ్యమంత్రి చెప్పుకొచ్చారు. తెలంగాణకు హైదరాబాద్ మెట్రో కీలక మౌలిక వసతి ప్రాజెక్టని ఈ సందర్భంగా లేఖలో సీఎం పేర్కొన్నారు. దీనికి సంబంధించిన పెండింగ్ అంశాలకు త్వరితగతిన పరిష్కారం అవసరమని చెప్పుకొచ్చారు. కాగా, ఈనెల 16వ తేదీన కూడా హైదరాబాద్ మెట్రో రైలు అంశంపై కిషన్ రెడ్డికి రేవంత్ రెడ్డి లేఖ రాశారు. ఈ సందర్భంగా సమస్య పరిష్కారానికి ఏ విOటింగ్‌కైనా తాను సిద్ధమేనని రేవంత్ అన్నారు. రైల్వే మంత్రితో వీలైనంత త్వరగా సమావేశం ఏర్పాటు చేయించా లన్నారు. ఆ సమావేశానికి సంబంధించి కిషన్ రెడ్డి పిలుపు కోసం తాను ఎదురు చూస్తానని పేర్కొన్నారు. ఇందుకు ఆయనతో వ్యక్తిగత భేటీకి సిద్ధమేనని సీఎం రేవంత్ చెప్పుకొచ్చారు.



## బెంగాల్‌కు
# పునర్వైభవం తెస్తాం

**గత ప్రభుత్వాల సంకెళ్ల నుంచి విముక్తి**

**ప్రజలు కాంగ్రెస్‌కు, టీఎంసీకి గుణపాఠం చెప్పిన ప్రజలు**

**బెంగాల్ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్ర|ధాని మోదీ**

**కోల్‌కతా, జూన్20:**
గత ప్రభుత్వాల హయాంలో బందీగా ఉన్న బెంగాల్ సంకెళ్ల నుంచి విముక్తి పొందిందని ప్రధాని మోడీ అన్నారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి సీఎం సువేందు అధికారి నేతృత్వంలోని ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. బెంగాల్

మిగతా 2లో

## ఓట్లు తొలగిస్తారన్న
# అపోహలు సరికాదు

**ఓట్ల ప్రక్షాళన చేపట్టడమే సర్ ప్రధాన ఉద్దేశ్యం**

**జూన్ 25 నుంచి సర్ పక్రియ ప్రారంభం**

**చనిపోయిన, అడ్రస్ మారిన వారి ఓట్లు మాత్రమే తొలగింపు**

**ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి స్పష్టీకరణ**



**హైదరాబాద్, జూన్20(క్విక్ టుడే న్యూస్):**
తెలంగాణ రాష్ట్రంలో జూన్ 25 నుంచి సర్ పక్రియ ప్రారంభం అవుతుందని ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి తెలిపారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. జూన్ 15 నుంచి జూన24 వరకు సన్నాహక పక్రియ జరుగుతుందని.. జూన్ 25 నుంచి జూలై 24 వరకు

మిగతా 2లో

## పీఎం కిసాన్
# నగదు విడుదల

**రూ. 2,000 చొప్పున 18,880 కోట్లు జమ**

**హుబ్లీ జిల్లాలో విడుదల చేసిన ప్రధాని నరేంద్ర మోదీ**

2లో..

## నరహరి లాకర్లలో
# కోటిన్నర నగదు

**రెండున్నర కిలోల బంగారు ఆభరణాలు**

**లాకర్లను బద్దలు కొట్టి తనిఖీలు చేసిన ఏసీబీ అధికారులు**

2లో..

## హైడ్రా ద్వారా
# 600 ఆపరేషన్స్ పూర్తి

**లక్షా 10వేల కోట్ల ఆస్తులు కాపాడాం**

**హైడ్రాపై దుష్ప్రచారం తగదు**

**మీడియా సమావేశంలో కమిషనర్ రంగనాథ్**

# నగరంలో పలుచోట్ల భారీ వర్షం

**జలమయమైన లోతట్టు ప్రాంతాలు**

4లో..



# ఆలయంలో విషాదం

**పైకప్పు కూలి నలుగురు మృతి**

**మహారాష్ట్రలోని యశ్వాడి గ్రామంలో ఘోర ప్రమాదం**

**ముంబై, జూన్ 20:**
మహారాష్ట్రలోని పర్భానీ జిల్లా యశ్వాడి గ్రామంలో శనివారం ఘోర ప్రమాదం సంభవించింది. ఇక్కడి ప్రసిద్ధ హనుమాన్ ఆలయంలో నిర్మాణంలో ఉన్న మండపం పైకప్పు భాగం ఒక్కసారిగా కూలింది. ఈ ప్రమాదంలో నలుగురు భక్తులు చనిపోగా, 20 మందికి పైగా తీవ్రంగా గాయపడ్డారు. మరికొందరు శిథిలాల

మిగతా 2లో

## పబ్లిక్ హెల్త్ క్యాపిటల్‌గా
# తెలంగాణ

**ఆరోగ్యమే అభివృద్ధికి అసలైన సూచిక**

**పేదలకు అండగా నిలవడమే నిజమైన వైద్యం**

**వైద్యం సామాన్యుడికి అందుబాటులో ఉండాలి**



**వ్యాధి చికిత్స కంటే నివారణెళి మిన్న**

**డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**

**హైదరాబాద్, జూన్20(క్విక్ టుడే న్యూస్):**
ప్రజల ఆరోగ్యమే అత్యున్నతమైన అభివృద్ధికి అసలైన నిదర్శనమని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ఇండియా హెల్త్ సమిట్ లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని

మిగతా 2లో



# పరేడ్ గ్రౌండ్‌లో యోగా



**హైదరాబాద్, జూన్20(క్విక్ టుడే న్యూస్):**
అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకుని సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో పెద్ద ఎత్తున యోగా నిర్వహించారు. ఈ

మిగతా 2లో

తరువాయి పేజీ..




## ఢిల్లీలో కాక్రోచ్ హైటెన్షన్

నిర్వహించారు. అయితే, తమ నిరసన టైమ్ పొడగించాలని సీజేపీ డిమాండ్‌ను పోలీసులు తిరస్కరించారు. దీంతో నిరసనకారుల్ని పోలీసులు ఆ ప్రదేశం నుంచి శాంతియుతంగా తొలగించడంతో ఉద్రిక్తత మొదలైంది. సాయంత్రం 6 గంటలకు కూడా మద్దతుదారులు పెద్ద సంఖ్యలో చేరాలని సీజేపీ పిలుపునిచ్చింది. అయితే, ఢిల్లీ పోలీసులు మాత్రం గడవు ముగిసిందని, నిరసనకారులు ప్రదేశాన్ని ఖాళీ చేయాలని ఆదేశించారు. జంతర్ మంతర్ వద్ద పోలీసులు భారీగా మోహరించారు. సీజేపీ వ్యవస్థాపకుడు అభిజిత్ దీప్కే, ఎస్ఎఫ్ఐకి చెందిన పలువురు విద్యార్థి నాయకులు ఇంకా వేదికపైనే ఉన్నారు. దీనికి ముందు జనాలను ఉద్దేశిస్తూ ప్రసంగించిన దీప్కే.. శాంతియుత నిరసనకు అనుమతి పొడగించాలని ఢిల్లీ పోలీసుల్ని కోరారు. చర్చలకు మేం సిద్ధం, విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలనేది మా డిమాండ్. బలవంతంగా మమ్మల్ని తొలగించడానికి పోలీసులు అరెస్టులు చేస్తే, అరెస్ట్ అయ్యే వారిలో నేనే మొదటి వ్యక్తిని అవుతానునని దీప్కే అన్నారు.

## బండి భగీరథ్‌కు మధ్యంతర బెయిల్

నేపథ్యంలో న్యాయవాదులు మధ్యంతర బెయిల్ కోరారు. వాదనల విన్న కోర్టు నెల 26 వరకు మధ్యంతర బెయిల్ మంజూరు చేస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. ఇదిలా ఉండగా.. గత నెలలో భగీరథ్‌పై పోక్సో చట్టం కింద కేసు నమోదైన విషయం తెలిసిందే. దీంతో అతడిని వెంటనే అరెస్ట్ చేయాలంటూ రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తాయి. కొన్ని రోజులుగా అజ్ఞాతంలో ఉన్న భగీరథ్ మే 17న ఎట్టకేలకు పోలీసులకు లొంగిపోయాడు. ఇక, నిందితుడిని పేట్‌బషీరాబాద్ పోలీసులు గతంలో న్యాయమూర్తి ఎదుట హాజరుపరిచారు. మేడ్చల్ మేజిస్ట్రేట్ అతడికి 14 రోజుల రిమాండ్ విధించారు. అనంతరం చర్లపల్లి జైలుకు తరలించారు. అంతకుముందు రెండు గంటలకుపైగా సిట్ అధికారులు అతడిని విచారించారు. అప్పటి నుంచి నెల రోజులకు పైగా జైలు జీవితం గడిపిన భగీరథ్ తాజాగా బెయిల్‌పై బయటకు రానున్నాడు.

## పబ్లిక్ హెల్త్ క్యాపిటల్‌గా తెలంగాణ




ప్రసంగించారు. ఈ సందర్భంగా వైద్య రంగ నిపుణులు, ప్రముఖ వైద్యులు, హాస్పిటల్స్, ఫార్మా, బ యోటెక్నాల జీ, డిజిటల్ హెల్త్ రంగానికి చెందిన ప్రతినిధులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ఆరోగ్యం అనేది కేవలం ఒక ప్రభుత్వానికి సంబంధించిన అంశం కాదన్నారు. ప్రతి ఒక్కరి ప్రాథమిక అవసరమని పేర్కొన్నారు. ఒక కుటుంబంలో ఎవరైనా అనారోగ్యానికి గురైతే ఆ కుటుంబం మొత్తం ఆర్థికంగా కుప్పకూలిపోతుందని, వారి జీవితాంతం దాచుకున్న పొదుపు మొత్తం ఒక్క క్షణంలో కరిగిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. పేదవాడు ఎటువంటి భయం లేకుండా ఆసుపత్రిలో అడుగుపెట్టేలా తక్కువ ధరకు వైద్యం అందుబాటులో ఉండాలన్నారు. దేశం ఆర్థికంగా ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటున్న తరుణంలోనే తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ ఎయిమ్స్ వంటి ఉన్నతమైన వైద్య విద్యాసంస్థలను స్థాపించి దేశానికి ఒక దిశను చూపించారన్నారు. పేద దేశంలో వైద్యం అనేది విలాసంగా మారకూడదనే ఉద్దేశంతో ఆనాడు పునాది వేశారన్నారు. అదేవిధంగా 1975లో ఇందిరా గాంధీ గారు తీసుకొచ్చిన సమగ్ర శిశు అభివృద్ధి సేవల పథకాన్ని గుర్తు చేశారు. రాజీవ్ గాంధీ హయాంలో తీసుకొచ్చిన యూనివర్సల్ ఇమ్యునైజేషన్ ప్రోగ్రామ్ ద్వారా దేశవ్యాప్తంగా వ్యాక్సినేషన్ ప్రక్రియను ఒక ఉద్యమంలా ముందుకు తీసుకెళ్లారన్నారు. డాక్టర్ మన్మోహన్ సింగ్ గారి నాయకత్వంలో వచ్చిన జాతీయ గ్రామీణ ఆరోగ్య మిషన్, ఆశా వర్కర్ల వ్యవస్థ గ్రామీణ ఆరోగ్య ముఖచిత్రాన్ని మార్చివేసిందని గుర్తుచేశారు. దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారు ప్రవేశపెట్టిన 'ఆరోగ్యశ్రీ' పథకం పేదవాడి ఆరోగ్యానికి భరోసా ఇచ్చిందన్నారు. పేదరికం కారణంగా ఏ ఒక్కరూ చావుకు దగ్గర కాకూడదని కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతానికి నిదర్శనమని అన్నారు. రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షల వరకు ఉచిత వైద్య సాయం అందిస్తూ, గుండె, కిడ్నీ వంటి ఖరీదైన జబ్బులకు సైతం పేదవాడు ధైర్యంగా కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందేలా ఈ పథకం అండగా నిలిచిందన్నారు. వైద్య రంగంలో వస్తున్న టెక్నాలజీ, టెలిమెడిసిన్, సరికొత్త పరికరాలు కేవలం కార్పొరేట్ వర్గాలకే పరిమితం కాకుండా అట్టడుగు వర్గాలకు సైతం అందాలని డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు. నాయకత్వం అనేది ఒక సర్టిఫికేట్ కాదు, అదొక బాధ్యత అని వ్యాఖ్యానిస్తూ, సైన్స్ అనేది సామాన్యుడికి, టెక్నాలజీ అనేది పేదవాడికి సేవ చేయాలన్నారు. ప్రస్తుత వైద్య విధానం వ్యాధి వచ్చిన తర్వాత చికిత్స అందించే 'ఇల్‌నెస్ కేర' గా మాత్రమే ఉండిపోకూడదన్నారు. వ్యాధి రాకుండా ముందే నివారించే 'వెల్‌నెస్ కేర' గా మారాలని ఉప ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. ఐసీయూల కంటే వ్యాధి నివారణెళి అత్యంత చౌకైన మార్గమని ఆయన వ్యాఖ్యానించారు. తెలంగాణ నేడు దేశంలోనే పబ్లిక్ హెల్త్ క్యాపిటల్‌గా అవతరించిందని భట్టి విక్రమార్క ప్రకటించారు. రాష్ట్రంలోని జిల్లా ఆసుపత్రుల బలోపేతం, వైద్య విద్యాసంస్థల విస్తరణ, నర్సింగ్ మరియు పారామెడికల్ రంగాలను ప్రోత్సహించడం ద్వారా వైద్య రంగాన్ని ముందుకు తీసుకువెళుతున్నామని అన్నారు. వైద్య రంగంలో పబ్లిక్ - ప్రైవేట్ భాగస్వామ్యం అనేది కేవలం వ్యాపార లాభాల కోసం కాకుండా, ప్రభుత్వ ఆశయాలకు ప్రైవేట్ రంగానికి ఉన్న నైపుణ్యాలను జోడించి ప్రజలకు అత్యుత్తమ సేవలు అందించడానికే ఉపయోగపడాలని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. వచ్చే దశాబ్ద కాలంలో వైద్య రంగానికి అవసరమైన మానవ వనరులను, నైపుణ్యాలను అందించడానికి తెలంగాణ పూర్తిగా సిద్ధంగా ఉందని డిప్యూటీ సీఎం ప్రకటించారు. హైదరాబాద్‌లో ఉన్న బలమైన ఫార్మాస్యూటికల్ బేస్, మెడికల్ డివైజెస్ పార్క్, ఐటీ టాలెంట్ మరియు ప్రభుత్వ అండదండల వల్ల తెలంగాణ ప్రపంచంలోనే మెడికల్ ఎక్సలెన్స్ ఇకోసిస్టమ్‌కు కేంద్రంగా మారిందన్నారు. ఇక్కడి నుంచే భారతదేశానికి, ప్రపంచానికి ఉపయోగపడే సరికొత్త హెల్త్ కేర్ ప్రొటోకాల్స్, డయాగ్నోస్టిక్స్ మరియు డిజిటల్ ప్లాట్‌ఫార్మ్‌లు రూపుదిద్దుకోవాలని ఆకాంక్షించారు.

# బెంగాల్‌కు పునర్వైభవం తెస్తాం

రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా తృణమూల్ కాంగ్రెస్, ప్రతిపక్ష పార్టీలపై ప్రధాని నరేంద్ర మోదీ తీవ్ర విమర్శలు గుప్పించారు. గతంలో రక్తపాతాన్ని, ప్రాణనష్టాన్ని చవిచూసి నప్పటికీ బెంగాల్ తన అస్తిత్వాన్ని, ఆత్మగౌరవాన్ని కోల్పోలేదని ప్రధాని పేర్కొన్నారు. దేశ విభజన సమయంలో రాష్టాన్ని భారత్ నుంచి విడదీయడానికి కాంగ్రెస్ చేసిన ప్రయత్నాలు విఫలమయ్యాయని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రయోజనాలను విస్మరించినందుకు ప్రజలు కాంగ్రెస్‌కు, టీఎంసీకి తగిన గుణపాఠం చెప్పారని అన్నారు. ఒకే ఒక్క ఎన్నికల తీర్పు తెచ్చిన మార్పు రాష్ట్రవ్యాప్తంగా స్పష్టంగా కనిపిస్తోందన్నారు. భారత్`బంగ్లాదేశ్ సరిహద్దు వెంబడి కంచె ఏర్పాటుకు టీఎంసీ ప్రభుత్వం భూమిని కేటాయించలేదని ప్రధాని దుయ్యబట్టారు. ఓటు బ్యాంకు కోసం చొరబాటుదారులను రాష్ట్రంలోకి మమత అనుమతించారని ఆరోపించారు. ఈ సమస్యను పరిష్కరించడానికి అధికారంలోకి వచ్చిన వెంటనే సరిహద్దుల్లో కంచె ఏర్పాటుకు భాజపా ప్రభుత్వం భూమిని కేటాయించిందన్నారు.







## ఓట్లు తొలగిస్తారన్న అపోహాలు సరికాదు




ఇంటింటికి వెళ్లి ఎన్యుమరేషన్ ఫాం అందజేసే ప్రక్రియ కొనసాగుతుందని చెప్పారు. మిస్ అయిన వారికి ఫాం 6తో మరోమారు ఎన్యూమరేట్ ఫాం అందజేసే అవకాశం ఉందన్నారు. జులై 31న ఓటర్ల డ్రాఫ్ట్ జాబితా విడుదల చేస్తామని, జులై 31 నుంచి ఆగస్టు 30 వరకు అభ్యంతరాల స్వీకరణ ఉంటుందన్నారు. అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అక్టోబర్ 1న తుది ఓటర్ల జాబితా విడుదల చేయనున్నట్లు సీఈవో వెల్లడించారు. ఓటరు జాబితాలో ప్రస్తుతం ఎక్కడ ఓటు ఉందో అదే అడ్రస్‌కు ఎన్యూమరేషన్ ఫాం వస్తుందని సీఈవో తెలిపారు. ఆ అడ్రస్‌లో ఓటరు లేకపోతే అతని ఓటు అక్కడ తొలగించబడుతుందన్నారు. ప్రస్తుతం ఉంటున్న అడ్రస్‌తో మళ్లీ ఓటరు ఫాం8తో ఓటును ఎన్‌రోల్‌మెంట్ చేసుకునే అవకాశం ఉంటుందని చెప్పారు. సర్ ప్రధాన ఉద్దేశం ఓటర్ల జాబితాను ప్రక్షాళన చేయడమని.. ఓటర్లను తొలగించడం కాదని స్పష్టం చేశారు. 24 ఏళ్లుగా ఇక్కడ ఓటర్ జాబితా ప్రక్షాళన జరగలేదన్నారు. ఈ మధ్య కాలంలో చాలా మంది మృతి చెంది ఉంటారని.. కొందరు వలస వెళ్లి ఉంటారని తెలిపారు. వాటన్నింటినీ సరి చేయడమే సర్ ఉద్దేశమని చెప్పారు. ఇందులో రాజకీయ ప్రేరేపితం ఏవీ ఉందన్నారు. ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. రాష్ట్రంలోని ప్రతీ పౌరునికి ఎన్యూమరేషన్ ఫాం ఇస్తారని తెలిపారు. కులం, మతంతో సంబంధం లేకుండా అందరికీ ఫాం ఇస్తారన్నారు. ఎన్యూమరేషన్‌లో ముస్లిం, హిందూ అనే వ్యత్యాసం ఉండదని చెప్పారు. ఒక వర్గం ఓట్లు తొలగిస్తారనే ఆందోళన అవసరం లేదని సీఈవో సుదర్శన్ రెడ్డి వెల్లడించారు.

## ఆలయంలో విషాదం

కింద చిక్కుకున్నారు. నుమాన్ దేవాలయాల్లో శనివారం నాడు భక్తుల రద్దీ సాధారణంగానే ఎక్కువగా ఉంటుంది. యశ్వాడి గ్రామంలోని ఈ ఆలయానికి కూడా ఉదయం నుంచే పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. భక్తులంతా దర్శనం కోసం వేచి ఉన్న సమయంలో, గత కొన్ని రోజులుగా నిర్మాణంలో ఉన్న మండపం పైకప్పు, దానికి ఆసరాగా ఉన్న ఒక పిల్లర్, గోవా కర్రలు ఒక్కసారిగా కుప్పకూలి కింద ఉన్న భక్తులపై పడ్డాయి. ఈ హఠాత్పరిణామంతో ఆలయ ప్రాంగణంలో ఒక్కసారిగా తీవ్ర కలకలం, భయాందోళనలు రేగాయి. ప్రాథమిక సమాచారం ప్రకారం.. ఈ ప్రమాదంలో నలుగురు ప్రాణాలు కోల్పోయినట్టు సమాచారం. మరికొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్టు తెలుస్తోంది. ఈ దుర్ఘటనలో దాదాపు 20 మంది భక్తులకు తీవ్ర గాయాలయినట్టు సమాచారం. వెంటనే స్పందించిన స్థానికులు, ఆలయ సిబ్బంది గాయపడిన వారిని సమీపంలోని ఆస్పత్రులకు తరలించారు. సమాచారం అందుకున్న వెంటనే స్థానిక పోలీసులు, సహాయక బృందాలు ఘటనా స్థలానికి చేరుకున్నాయి. గత కొన్ని రోజులుగా ఈ సభామండపం నిర్మాణ పనులు జరుగుతున్నాయి. నిర్మాణంలో ఉన్న మండపం కూలిపోవడానికి గల కచ్చితమైన కారణాలు ఇంకా తెలియరాలేదు.

## పరేడ్ గ్రౌండ్‌లో యోగా

కార్యక్రమంలో భారీగా ప్రజలు, విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు హాజరయ్యారు. తెలంగాణ గవర్నర్ శివప్రతాప్ శుక్లా, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, ఎంపీలు ఈటల రాజేందర్, లక్ష్మణ్, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు, సినీ నటులు నవీన్ పోలిశెట్టి, డింపుల్ హయాతి తదితరులు పాల్గొని యోగా సాధన చేశారు. ఏటా మాదిరిగానే యోగా కార్యక్రమం నిర్వహించినట్టు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. నిత్యం యోగా చేయడం వల్ల రుగ్మతల బారిన పడకుండా ఉండొచ్చని తెలిపారు.





# పాడి రైతుకు ప్రభుత్వం భరోసా



**27 లక్షల మంది విద్యార్థులకు 'విజయ' పాలు**

**పాడి రైతులకు బకాయిల్లేని చెల్లింపులు**

**లాభసాటిగా తెలంగాణ పాడి పరిశ్రమ**

**డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడి**

హైదరాబాద్, జూన్20(క్విక్ టుడే న్యూస్):

రాష్ట్రంలో పాడి పరిశ్రమ విÖద ఆధారపడి జీనం సాగిస్తున్న రైతులను ఆదుకోవడంతో పాటు విజయా డైరీనీ ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ప్రజాప్రభుత్వం అవసరమైన చర్యలు తీసుకుంటుందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. రాష్ట్రంలోని పాడిపరిశ్రమను ఆదుకోవాలని, పాల ఉత్పత్తులపై ఆధారపడిన వారి జీవితాలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు ప్రజాప్రభుత్వం కృత నిశ్చయంతో పనిచేస్తోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పిన మాటను ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలు,అంగన్ వాడీ కేంద్రాలకు విజయ డెయిరీ నుంచి పాలను సరఫరా చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీనికి సంబంధించి సాధ్యాసాధ్యాలపై ఉప ముఖ్యమంత్రి నేతృత్వంలో ఉన్నత స్థాయి సవిÖక్షా సమావేశం సచివాలయంలో జరిగింది. ఈ సమావేశంలో డిప్యూటీ సీఎంతో పాటు పశుసంవర్ధక శాఖా మంత్రి వాకిటి శ్రీహరి పాల్గొన్నారు. ఈ సమావేశంలో రాష్ట్రంలో పాల వినియోగం, సేకరణ, రైతులకు చెల్లించాల్సిన బిల్లులపై లోతైన చర్చ జరిగింది. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న పాల వినియోగం, కొత్తగా ప్రభుత్వం ప్రకటించిన మేరకు వివిధ పాఠశాలల్లో చదువుకుంటున్న 27 లక్షల మంది విద్యార్థులకు పాలను అందించే అంశంపై అధికారులతో చర్చించారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో మొత్తం పాల ఉత్పత్తికి సంబంధించి ఖచ్చితమైన లెక్కలు తీసుకురావాలని అధికారులను ఆయన ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి పాలిచ్చే పశువుల అసలు సంఖ్యను గుర్తించాలని ఆదేశించారు. పాలిచ్చే పశువుల ద్వారా వస్తున్న వాస్తవ ఉత్పత్తిని లెక్కగట్టి సమగ్ర నివేదికను తదుపరి సమావేశంలో ఇవ్వాలని సంబంధిత అధికారులకు డిప్యూటీ సీఎం ఆదేశించారు.ర్గైతుల నుంచి సేకరించే పాల ధరపై స్పష్టమైన విధానం ఉండాలన్నారు. రైతులకు బకాయులు లేకుండా ఎప్పటి కప్పుడు బిల్లులు చెల్లించేలన్నారు. పాఠశాలలకు సరఫరా చేసే పాలకు సంబంధించిన బిల్లులను సంక్షేమ శాఖలు నేరుగా ఆయా విభాగాలకే బదిలీ చేయాలని చెప్పారు. దీనివల్ల రైతులకు ఎలాంటి బకాయిలు ఉండవని చెప్పారు. గ్రావిÖణ ప్రాంతాల్లోని ప్రజలు పాడి పరిశ్రమ విÖదే ఆధారపడతారని ఉప ముఖ్యమంత్రి అన్నారు. ఈ నేపథ్యంలో పాడి రైతులకు సమయానికి డబ్బులు చెల్లిస్తే.. వారి కుటుంబం ఆర్థికంగా బలోపేతం అవుతుంది.. డైరీకి నమ్మకంతో పాలు పోస్తారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో పాడి పరిశ్రమను లాభసాటిగా మార్చేందుకు, పాల ఉత్పత్తులను గణనీయంగా పెంచేందుకు ఆధునిక పద్ధతులను అనుసరించాలని ఆయన సూచించారు. రైతులకు వ్యవసాయం పైనే కాకుండా, పాడి పరిశ్రమ ద్వారా అదనపు జీవనోపాధి కల్పించేందుకు అవసరమైన అన్ని రకాల చర్యలు తీసుకోవాలన్నారు.

# హైడ్రా ద్వారా 600 ఆపరేషన్స్ పూర్తి

**లక్షా 10వేల కోట్ల ఆస్తులు కాపాడాం**

**హైడ్రాపై దుష్ప్రచారం తగదు**

**మీడియా సమావేశంలో కమిషనర్ రంగనాథ్**

హైదరాబాద్, జూన్20(క్విక్ టుడే న్యూస్):



హైడ్రాపై దుష్ప్రచారం జరుగుతోందని.. పని గట్టుకుని తమను కొందరు బద్నాం చేస్తున్నారని హైడ్రా కమిషనర్ రంగనాథ్ పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రశ్నించడం ఉండాలని, కాని దుష్ప్రచారంతో అడ్డుకోరాదని తెలిపారు. దోపిడీకి గురికాకుండా ఉండాలని ప్రత్యేక తెలంగాణ కోసం ఇక్కడి ప్రజలు కొట్లాడారని తెలిపారు. హైడ్రా ద్వారా లక్షా పదివేల కోట్ల ఆస్తులు కాపాడామని వివరించారు. శనివారం హైదరాబాద్ వేదికగా రంగనాథ్ విÖడియాతో మాట్లాడారు. హైడ్రా ద్వారా 600 ఆపరేషన్స్ పూర్తి చేశామని తెలిపారు. చట్టం అందరికీ ఒకటేనని... హైడ్రా ఎవరికీ పక్షపాతంగా వ్యవహరించదని స్పష్టం చేశారు. హైడ్రా డిజాస్టర్ కోసం కాదని.. ఆస్తుల పరిరక్షణ కోసమేనని తేల్చిచెప్పారు. సోషల్ విÖడియాలో తమపై అసత్యాలు చెబుతున్నారని అన్నారు. ప్రభుత్వ ఆస్తులను కాపాడటంలో రాష్ట్ర సర్కార్ హైడ్రాకి ఫ్రీడం ఇచ్చిందని రంగనాథ్ వెల్లడించారు. పార్టీలకు అతీతంగా తాము పనులు చేస్తున్నామని చెప్పుకొచ్చారు. భాగ్యనగరంలో ఫాతిమా కాలేజీ లాగా చాలా స్కూల్స్, కాలేజీలు ఉన్నాయని ప్రస్తావించారు. హైడ్రాకి ఎంఐఎం, కాంగ్రెస్ అందరూ ఒకటేనని తేల్చిచెప్పారు. హైడ్రా ఎప్పుడూ సైలెంట్‌గా ఉండదన్నారు. హైడ్రా రాత్రికి రాత్రి నిర్మాణాలను కూలగొడుతుందనేది తప్పుడు ప్రచారమని తెలిపారు. గుడిసెలు వేసిన చోట విÖడియాని తీసుకెళ్లి చూపించామని... అప్పుడు ఉన్నదాని కంటే వంద గుడిసెలు ఎక్కువగా పెరిగాయని.. దాని వెనకాల కొన్ని శక్తులు ఉన్నాయని చెప్పుకొచ్చారు. గుడిసెలు వేసిన చోట జెన్యూన్‌గా ఉన్నాయా? లేదా? పరిశీలించి... డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇచ్చిన తర్వాత చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. హైడ్రా రాకపోతే... ఇప్పుడు ఉన్నవి కూడా కనపడకుండా పోయేవని రంగనాథ్ తెలిపారు. ఈ నెల 9వ తేదీన భాగ్యనగరంలో కురిసిన వర్షానికి సిటీ అతలాకుతలం అయిందని అన్నారు. లక్షమందికి మంచి చేయాలంటే కొందరికి చెడు జరుగుతుందని తెలిపారు. హైడ్రా తప్పు ఉంటే తప్పకుండా క్షమాపణ అడుగుతామని చెప్పారు. హైడ్రా చాలా నేర్చుకుందని, చాలా పనులు పూర్తి చేసిందని... తప్పులు జరిగితే.. సరి చేసుకుంటూ ముందుకెళ్తుందని వివరించారు. హైడ్రా సెటిల్‌మెంట్లకు అడ్డాగా కాకుండా.. రాజకీయాలకు అతీతంగా ముందుకు పోతుందని స్పష్టం చేశారు. ప్రజలకు నమ్మకం, విశ్వాసం కలిగించే విధంగా హైడ్రా పని చేస్తోందని రంగనాథ్ పేర్కొన్నారు.



## తెలంగాణ స్వాప్నికుడు ప్రొఫెసర్ జయశంకర్

**తెలంగాణ సాధనే శ్వాసగా జీవించిన సార్**

**వర్ధంతి సందర్భంగా త్యాగం, కృషిని గుర్తు చేసిన సీఎం రేవంత్**

హైదరాబాద్, జూన్20(క్విక్ టుడే న్యూస్):

తెలంగాణ జాతిపిత, స్వరాష్ట్ర స్వాప్నికులు ప్రొఫెసర్ కె. జయశంకర్ సార్ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుడి త్యాగాన్ని, కృషిని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి స్మరించుకున్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనే ఉచ్ఛ్వాస నిచ్ఛ్వాసలుగా ఆయన జీవితాన్ని గడిపారని గుర్తు చేసుకున్నారు. ఆ మహనీయుడి త్యాగాన్ని తెలంగాణ సమాజం, ప్రజా ప్రభుత్వం సదా గుర్తుంచుకుంటుందని తెలిపారు. ఆ మహనీయుడి ఉద్యమ స్ఫూర్తిని కొనసాగిస్తామని చెప్పారు. ఆయన ఆశయ సాధనకు కోసం ప్రజా ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉంటుందని స్పష్టం చేశారు. హైదరాబాద్ రాష్ట్రాన్ని ఆంధ్ర రాష్ట్రంలో విలీనం చేయడాన్ని జయశంకర్ సార్ వ్యతిరేకించారని తెలిపారు. ఏపీలో విలీనంతో జరిగిన అన్యాయాన్ని ఎప్పటికప్పుడు వివరిస్తూ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమాన్ని ఆరు దశాబ్దాలు సజీవంగా ఉంచిన ఘనత ఆయనదేనని కొనియాడారు.

## బస్సులో బంగారు ఆభరణాల చోరీ

నంద్యాల, జూన్20(క్విక్ టుడే న్యూస్):

డోన్ జాతీయ రహదారిలో ఉన్న ఓ దాబా వద్ద ప్రైవేటు బస్సులో చోరీ జరిగింది. హైదరాబాద్ వైపు వెళుతున్న ప్రైవేటు బస్సులో ప్రయాణిస్తుండగా తన వద్ద నుంచి సుమారు 2.750 కిలోల బంగారం మాయమైందని బాధితుడు మోతీలాల్ తెలిపారు. బస్సు జడ్చర్ల దాటిన తర్వాత బంగారు ఆభరణాలు చోరీకి గురైనట్లు గుర్తించిన బాధితుడు.. శనివారం మధ్యాహ్నం డోన్ పోలీస్ స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేశారు. శుక్రవారం అర్ధరాత్రి 12 గంటల సమయంలో దాబా వద్ద బస్సు ఆగినప్పుడు చోరీ జరిగిందని పేర్కొన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. గతంలోనూ ఈ దాబా వద్ద రెండు సార్లు వెండి చోరీ ఘటనలు జరగడం గమనార్హం.

## ట్రైన్‌లు, స్టేషన్లలో భిక్షాటన నిషేధం

**టిక్కెట్ లేని ప్రయాణంపై రూ.500 జరిమానా**

న్యూఢిల్లీ, జూన్20:

భారతీయ రైల్వే కొత్త నిబంధనలను తీసుకొచ్చింది. టికెట్ లేకుండా ప్రయాణించే వారిపై జరిమానాను రూ.250 నుంచి రూ.500కు పెంచింది. సవరించిన నిబంధనలు జులై 1 నుంచి అమల్లోకి రానున్నాయి. చెల్లుబాటు కానీ లేదంటే ఇప్పటికే వినియోగించిన టికెట్‌తో తిరిగి రైలు ప్రయాణం చేస్తే.. ఆ టికెట్ ఛార్జీలతో పాటు అదనంగా రూ.500 ఫైన్ కట్టాల్సి ఉంటుంది. ఇంతకుముందు రూ.250గా ఉండగా.. ఇప్పుడు రెట్టింపు చేసింది. ఇతరుల పేరుపై బుక్ చేసుకొని ప్రయాణించినట్లయితే.. టికెట్ చెల్లదు. ఆ ప్రయాణికుడు రూ.500 చెల్లించాల్సి ఉంటుంది. ఒకవేళ జరిమానా చెల్లించకపోతే చట్టపరమైన చర్యలు ఎదుర్కోవాల్సి వస్తుంది. అనుమతి లేకుండా ప్రయాణికులు లేదా విక్రేతలు రైళ్లలో లేదంటే రైల్వే స్టేషన్‌లో తినుబండారాలు, ఇతర వస్తువులు విక్రయించకూడదు. నిబంధనలు ఉల్లంఘిస్తే రూ.2 వేల జరిమానా విధిస్తారు. రైల్వే కోచ్‌లలో, స్టేషన్‌లో భిక్షాటన నిషేధం విధించారు. ఏడాదిలో పదేపదే రైల్వే నిబంధనలను ఉల్లంఘిస్తే వారు జైలు శిక్ష ఎదుర్కోవాల్సి ఉంటుంది. రైల్వేస్టేషన్‌లో లేదా రైలు ప్రయాణంలో తోటి ప్రయాణికులతో అసభ్యంగా ప్రవర్తించిన, దూషించిన వారికి భారీగా జరిమానాలు విధిస్తారు. మహిళలకు కేటాయించిన బెర్త్‌లు, కోచ్‌ల్లో పురుషులు ప్రవేశిస్తే రూ.2500 వరకు జరిమానా పడనుంది.

## టీటీడీకి రూ.20 లక్షల విరాళం

హైదరాబాద్, జూన్20(క్విక్ టుడే న్యూస్):

తిరుమల తిరుపతి దేవస్థానం ట్రస్టులకు భారీ విరాళం అందింది. హైదరాబాద్‌కు చెందిన వ్యాపార వేత్తలు వడ్లమÖడి లలిత్‌కుమార్, యలమంచిలి కృష్ణారావు శ్రీ వేంకటేశ్వర అన్నప్రసాదం ట్రస్టుకు రూ.10 లక్షల చొప్పున రూ.20 లక్షల విరాళం ప్రకటించారు. హైదరాబాద్‌లోని క్యాంప్ కార్యాలయంలో తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడును కలిసి ఆ విరాళం డీడీలను అందజేశారు. మహాయజ్ఞంలా నిత్యం లక్షలాది మంది భక్తులకు అన్న ప్రసాదాల వితరణకు సహకారం అందించిన దాతలను ఆయన అభినందించారు.

## మూసీ నిర్వాసితులకు ముందు న్యాయం చేయండి

**బీజేపీ అధ్యక్షుడు రామచంద్రరావు డిమాండ్**

హైదరాబాద్, జూన్20(క్విక్ టుడే న్యూస్):

మూసీ పునరుద్ధరణకు భాజపా వ్యతిరేకం కాదని ఆ పార్టీ తెలంగాణ అధ్యక్షుడు రామచందర్‌రావు అన్నారు. బాధితులకు న్యాయం చేశాక, ప్రాజెక్టు పనులు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. గాంధీ సరోవర్ ప్రాజెక్టుకు రక్షణశాఖ అనుమతి ఇచ్చిన విషయాన్ని గుర్తుచేశారు. ప్రముఖ పారిశ్రామికవేత్త ఫణికుమార్‌కు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. సింగరేణి స్కామ్ బయటపడుతుందనే కేంద్రమంత్రి కిషన్‌రెడ్డిని టార్గెట్ చేస్తున్నారని ఆరోపించారు. వర్గపోరు కారణంగానే ప్రాంతీయ పార్టీలు చీలిపోతున్నాయని వ్యాఖ్యానించారు. రాష్ట్రవ్యాప్తంగా కొన్ని స్కూళ్లలోనే పుస్తకాలు, యÖనిఫాంలు ఇచ్చారు. కనీస మౌలిక సదుపాయాలు లేని బడులు లెక్కలేనన్ని ఉన్నాయి. ప్రభుత్వ పాఠశాలల దుస్థితి ఎలా ఉందో రేవంత్‌రెడ్డి చూడాలి. ప్రైవేటు పాఠశాలలు ఎందుకు పెరుగుతున్నాయి? కేంద్రీయ విద్యాలయాలకు ఉన్న ఆదరణ ప్రభుత్వ బడులకు ఎందుకు లేదు? బ్జడెట్‌లో విద్యారంగానికి కేటాయింపులు పెంచాలి.

## ఐఐటీ బాంబే క్యాంపస్‌లోకి చిరుత

**కుక్కను చంపి తీసుకెళ్లినట్లు సీసీ కెమెరాల్లో రికార్డు**

ముంబై, జూన్20:

ఐఐటీ బాంబే క్యాంపస్‌లోకి ఓ చిరుత ప్రవేశించింది. స్టాఫ్ హాస్టల్ ఏరియాలో ఓ కుక్కను చంపేసింది. పోవాయ్‌లో ఉన్న వర్సిటీ సీసీ కెమెరాలకు ఆ ఘటన చిక్కింది. ఈ ఘటన 19వ తేదీ తెల్లవారుజామున రెండు గంటలకు జరిగింది. క్యాంపస్‌లోకి చిరుత ప్రవేశించడంతో విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. క్యాంపస్‌లోని రెసిడెన్షియల్ ఏరియాలో చిరుత సంచరిస్తున్నట్లు ఇప్పటికే ఫిర్యాదు ఉన్నది. హాస్టల్ మెట్ల వద్ద ఉన్న ఓ కుక్కను చిరుత తన నోటితో పట్టి చంపేసింది. చాలా నెమ్మదిగా వాకింగ్ చేసుకుంటూ వచ్చిన ఆ చిరుత సడెన్‌గా కుక్కపై దాడి చేసింది. చనిపోయిన కుక్క బాడీతోనే ఆ చిరుత అదృశ్యమైంది. క్యాంపస్ విద్యార్థులు, సిబ్బంది, స్థానికులు ఆ



## పీఎం కిసాన్ డబ్బులు విడుదల

**రూ. 2,000 చొప్పున 18,880 కోట్లు జమ**

**హుగ్లీ జిల్లాలో విడుదల చేసిన ప్రధాని నరేంద్ర మోదీ**

కోల్‌కతా, జూన్20:


పీఎం కిసాన్ డబ్బులు విడుదలయ్యాయి. ప్రధాని మోదీ 23వ విడత నిధులను విడుదల చేశారు. ఈ విడత ద్వారా దేశవ్యాప్తంగా ఉన్న 9.44 కోట్ల మందికి పైగా అర్హులైన రైతు కుటుంబాల ఖాతాల్లోకి రూ. 2,000 చొప్పున మొత్తం రూ. 18,880 కోట్లు నేరుగా జమయ్యాయి. రైతులకు పెట్టుబడి సాయం అందించేందుకు కేంద్రం అమలు చేస్తున్న పీఎం` కిసాన్నిధులు విడుదలయ్యాయి. పశ్చిమ బెంగాల్‌లోని హుగ్లీ జిల్లాలో జరిగిన కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ ఈ నిధులను విడుదల చేశారు. 23వ విడత కింద ఒక్కో రైతు ఖాతాలో రూ.2 వేలు చొప్పున జమ అయ్యాయి. దీంతో దేశవ్యాప్తంగా 9.44 కోట్ల మంది రైతులకు లబ్ధి చేకూరింది. కేందప్రభుత్వం 2019లో పీఎం`కిసాన్ పథకాన్ని ప్రారంభించింది. ఏటా మూడు దఫాలుగా రూ.2 వేలు చొప్పున మొత్తంగా రూ.6వేలను రైతుల ఖాతాల్లో వేస్తున్నారు. పీఎం కిసాన్ నిధులు పొందే వారి జాబితాలో మీ పేరుందో లేదో తెలుసుకోవచ్చు. ఇందుకోసం పీఎం కిసాన్ వెబ్‌సైట్‌లోకి వెళ్లి అందులో 'ఫార్మర్ కార్నర్' సెక్షన్‌లోకి వెళ్లాలి. అందులో లబ్దిదారుల లిస్ట్‌పై క్లిక్ చేస్తే రాష్ట్రం, జిల్లా, బ్లాక్, గ్రామం ఎంచుకుంటే లబ్దిదారుల జాబితా కనిపిస్తుంది. అందులో మీ పేరు ఉందో లేదో తెలుసుకోవచ్చు. ఇ`కేవైసీ చేయని వారికి నిధులు జమ కావు. కాబట్టి అదే పోర్టల్‌లో ఇ`కేవైసీ ఆప్షన్ ఎంచుకుని ఆధార్ నంబర్, ఓటీపీ ద్వారా వెరిఫికేషన్ పూర్తి చేయొచ్చు.

## నరహరి లాకర్లలో కోటిన్నర నగదు

**రెండున్నర కిలోల బంగారు ఆభరాణాలు**

**లాకర్లను బద్దలు కొట్టి తనిఖీలు చేసిన ఏసీబీ అధికారులు**

హైదరాబాద్, జూన్20(క్విక్ టుడే న్యూస్):



ల్యాండ్స్ అండ్ సర్వే డిప్యూటీ డైరెక్టర్ సుంకరి నరహరి లాకర్లలో భారీగా నగదు, బంగారు ఆభరణాలు బయటపడ్డాయి. దాదాపు కోటిన్నర నగదుతో పాటు, రెండున్నర కిలోల బంగారు అభరణాలను లాకర్లలో అధికారులు గుర్తించారు. నరహరిపై అవినీతి, అక్రమాస్తుల ఆరోపణలు నేపథ్యంలో ఆయనపై ఏసీబీ అధికారులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. ఈ దర్యాప్తును ఏసీబీ అధికారులు ముమ్మరం చేశారు. ఈక్రమంలో నరహరికి సంబంధించిన బ్యాంకు లాకర్లను బద్దలు కొట్టి కీలక ఆధారాలను సేకరించారు. నరహరి కుటుంబ సభ్యులు లాకర్ తాళాలను అందించేందుకు నిరాకరించడంతో న్యాయస్థానం అనుమతి తీసుకుని ఏసీబీ అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. కోర్టు జారీ చేసిన సెర్చ్ వారెంట్ ఆధారంగా బ్యాంకు అధికారుల సమక్షంలో లాకర్లను బద్దలు కొట్టి తనిఖీలు నిర్వహించారు. ఈ పక్రియ మొత్తం నిబంధనల ప్రకారం జరిగింది. ఈ సోదాల సమయంలో లాకర్లలో భారీ మొత్తంలో నగదు, బంగారం ఉన్నట్లు ఏసీబీ అధికారులు గుర్తించారు. లాకర్‌లో రూ.1.50 కోట్ల నగదుతో పాటు సుమారు రెండున్నర కిలోల బంగారం లభించింది. స్వాధీనం చేసుకున్న బంగారం విలువను అధికారులు అంచనా వేస్తున్నారు. లాకర్లలో దొరికిన నగదు, బంగారానికి సంబంధించిన పత్రాలను కూడా ఏసీబీ అధికారులు పరిశీలిస్తున్నారు. అవసరమైతే ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన బ్యాంకు రికార్డులు, పన్ను వివరాలను కూడా పరిశీలించే అవకాశం ఉంది. ఈ పరిణామం రాష్ట్రవ్యాప్తంగా సంచలనంగా మారింది. భారీ మొత్తంలో నగదు, బంగారం బయటపడటంతో ఈ కేసు మరింత ప్రాధాన్యం సంతరించుకుంది. ఏసీబీ అధికారులు సేకరించిన ఆధారాల ప్రకారం తదుపరి చర్యలు చేపట్టనున్నట్లు తెలుస్తోంది.

## సంపాదకీయం

### ఆధునిక కాలంలోనూ అద్భుత ఆరోగ్య ప్రక్రియ యోగా!

మన రుషులు అందించకినే అద్భుత ఆరోగ్య ప్రక్రియ యోగా. ఆధునిక కాలంలో మనమంతా చేస్తున్న కసరత్తులకు పూర్వమే రుషులు యోగా ద్వారా మన శరీరాన్ని అదుపులో పెట్టుకోవడమెలాగో ఆచరించి చూపారు. వేల ఏళ్లుగా ఈ యోగా అన్నది ఆనాటి దినచర్యలో భాగం. యోగాతో సంపూర్ణ ఆరోగ్యం సాధించవచ్చని నిరూపితం అయ్యింది. ఇతర వ్యాయామాకంటే భిన్నమైన యోగాభ్యాసము దానిలో నిబిడీ కృతంగా ఉన్న ఆద్ధ్యాత్మిక భావం కారణంగా దేశవిదేశాలలో విశేషప్రాచుర్యాన్ని సంతరించుకున్నది.ఆరోగ్యమే మహాభాగ్యం అన్న నానుడికి యోగా పరమౌషధం. యోగా చేసేవారిలో ధృఢత్వం, మానసిక ప్రశాంతతను గమనించవచ్చు. ముఖ్యంగా పాశ్చాత్యదేశాల యోగా ప్రాచుర్యము, ఆదరణ అమోఘమైనది. పాశ్చాత్య దేశీయులకు యోగా మీద ఉన్న విశేషమైన మక్కువ, ఆకర్షణ లోక విదితం. బుద్ధ ఆరామలాలో ఇచ్ఛేశిక్షణలో యోగా కూడా ఒక భాగమే. వారి వేషధారణ క్రమశిక్షణ ప్రపంచ ప్రాముఖ్యత ఆకర్షణ సంతరించుకున్నది. భారతీయ సంప్రదాయిక యోగశిక్షణా తరగతులను అనేక దేశాలలో నిర్వహిస్తున్నారు. ఇతర వ్యాయామములు శరీరదారుఢ్యాన్ని మాత్రమే మెరుగు పరచడములోదృష్టిని సారిస్తాయి. యోగా భ్యాసము ధ్యానం, ప్రాణాయామం లాంటి పక్రియలు మానసిక ఏకాగ్రత వలన మానసిక ప్రశాంతతను కలిగించి మానసిక ఆరోగ్యానికి కూడా దోహద పడుతుంది. మానసిక వత్తిడులు, హృద్రోగము, రక్తపోటు లాంటి వ్యాధుల తీవ్రత తగ్గించటానికి తోడ్పడుతుందని ప్రయోగాత్మకంగా యోగా నిరూపించింది. సనాతన సంప్రదాయమైన యోగా అధునిక కాలంలో కూడా అనేకమంది అధునికుల అభిమానాన్ని చూరగొన్నది. ప్రధాని మోడీ చొరనవతో ఐక్యరాజ్య సమితి జూన్ 21న యోగా దినోత్సవం జరుపుకోవడానికి అంగీకరిం చింది. దీంతో ప్రపంచ వ్యాప్తంగా 21న అంతర్జాతీయ యోగా జరుపుకుంటున్నాం. ఇది భారతీయులకు గర్వకారణంగా చెప్పుకోవాలి. జూన్ 21 ఉత్తరార్ధగోళంలో అత్యధిక పగటి సమయం ఉన్న రోజు. ప్రపంచంలోని పలు ప్రాంతాల్లో ఆ రోజుకు ప్రత్యేకత కూడా ఉంటుంది. ఎక్కువ పగటి సమయం ఉన్న రోజుగా గుర్తింపు పొందడంతో అదే రోజును అంతర్జాతీయ యోగా దినోత్సవంగా జరుపుకోవాలని ఐక్యరాజ్యసమితికి ప్రధాని మోదీ సూచించారు. దీంతో అంతర్జాతీయ యోగ దినోత్సవము ప్రతి సంవత్సరం జూన్ 21 న జరుపడానికి నిశ్చయించారు. 2014 సెప్టెంబరు 27న భారత ప్రధాని నరేంద్రమోడి ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం ప్రతి సంవత్సరం జూన్ 21న జరుపుకొనుట గురించి ప్రతిపాదన చేశారు. ఈ తీర్మానానికి 193 ఐరాస ప్రతినిధులలో 175 మంది మద్దతు ఇచ్చారు. భద్రతా కమిషన్‌లో శాశ్వత సభ్యులుగా ఉన్న భారతదేశం, అమెరికా, ఇంగ్లాండ్, చైనా, ఫ్రాన్స్, రష్యా వంటి దేశాలు కూడా ఈ తీర్మానానికి సహ ప్రతినిధులు. విస్తృతమైన చర్చల తరువాత డిసెంబర్ 2014 లో ఆమోదించబడింది. 2015 జూన్ 21 న, మొదటి అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ప్రపంచవ్యాప్తంగా జరుపుకున్నారు. మన యోగా గురించి వేల ఏళ్ల క్రితం ఆచారంలో ఉన్నట్లు పురాణాలు, ఇతిహాసాల్లో ఉంది. ఈశ్వరుడు తపస్సు చేస్తున్నప్పుడు పద్మాసనంలో ధ్యానయోగంలో ఉన్నట్లు పురాణాలలో వర్ణించబడి ఉంది. లక్ష్మీదేవి ఎప్పుడు పద్మాసినియే, మహా విష్ణువు నిద్రను యోగనిద్రగా వర్ణించబడింది. తాపసులు తమ తపసును పద్మాసనంలోనే చేసినట్లు పురాణ వర్ణన. ఇంకా లెక్కకు మిక్కిలి ఉదాహరణలు హిందూ సంప్రదాయంలో చోటు చేసుకున్నాయి. బుద్ధ సంప్రదాయంలో, జైన సంప్రదాయం లోను, సన్యాస శిక్షణలోను యోగా ప్రధాన పాత్ర పోషిస్తుంది. సింధు నాగరికత కుడ్య చిత్రాల ఆధారంగా యోగా వారి నాగరికతలో భాగంగా విశ్వసిస్తున్నారు. 11 వ శతాబ్దమున గోరఖ్ నాద్ శిశ్యుడగు స్వామి స్వాత్వారామ ముని హఠయోగం అను యొగ శాస్త్ర గ్రంథం వ్రాసి యున్నారు. ఇందులో ఆసనములను, ప్రాణాయామ పద్ధతులను, బంధములను, ముద్రలను, క్రియలను సవిస్తారముగ వ్రాసి యున్నారు. అనేక వేల ఆసనములలో 84 ఆసనములను ముఖ్యమైనవిగా చెప్పబడినవి. ముఖ్యముగ ధ్యానమునకు కావలసిన సుఖాసనము, సిద్ధాసనము, అర్ధ పద్మాసనము, పద్మాసనములు ముఖ్యమని చెప్ప బడింది. ఇదె విధముగ పాతంజలి యొగ శాస్త్రమున `స్థిరసుఖ మాసనమ్` అని ఆసనము నకు నిర్వచనము ఉంది. ప్రాణాయామ సాధనలో `సూర్య భేదన, ఉజ్జాయి, శీతలి, సీత్కారి, భస్త్రిక, భ్రామరి, ప్లావని, మూర్ఛ `ఇతి అష్ట కుంభకాని వంటి 8 ప్రాణాయమములు చెప్ప బడెను. జాలంధర బంధము, మూల బంధము, ఉడ్యాన బంధము ` ఈ మూడు బంధములు ముఖ్యమని చెప్పబడెను. ముద్రలలో మహాముద్ర, మహాబంధ, మహాభేధ `ముఖ్య మగు ముద్రలుగ చెప్ప బడెను. శరీర మునకు బహిర్ అంతర్ శుచి చాల అవసరముగ ఈ హఠయొగమున ప్రధాన అంశముగ చెప్పబడింది.`ధవుతి, నేతి, వస్తి, నౌలి, త్రటకం, తధా కఫాల భాతి ఏతాని షట్ కర్మాణి ` అని వివరణగలదు.. అంటే యోగాలో ఏయే ఆసనం వేస్తే..ఏయే అవయవం బాగా పనిచేస్తుందన్న విషయం దాగివుంది. అందుకే శరీరాన్ని మన అదుపులో ఉంచుకుని శారీరక, మానసిక ప్రశాంతతను పొంతేందుకు చేసే విధానమే యోగ. యోగతో ఆరోగ్యం మన స్వాధీనంలో ఉంటుంది. శ్వాస ప్రక్రియ వలన ఆరోగ్యం స్థిరంగా ఉంటుంది. అలాగే మన జఠరం బాగా పనిచేసి అవయవాలు పనిచేయ డానికి దోహదపడుతుంది. ఇలాంటి యోగను ఏటా అంతర్జాతీయంగా జరుపుకోవాలన్న నిర్ణయం వల్ల ఇప్పుడు ప్రపంచ దేశాల్లో యోగా ప్రాముఖ్యతను గుర్తించారు. మన నిత్య జీవితంలో యోగాను భాగం చేసుకుంటే ఆరోగ్యం మన అదుపులో ఉంటుంది. శరీరం అదుపులో ఉంటుంది. దీనిని ప్రతి ఒక్కరూ భాగం చేసుకుంటే జీవితం సుఖమయంగా సాగగలదు.

# ఏటా రూ.20 వేలు ఇస్తామన్న హామీ నిలబెట్టుకున్నాం

**రైతులు బాగుంటేనే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బాగుంటుంది**

**48 గంటల్లో ధాన్యం కొనుగోలు మొత్తాన్ని జమచేస్తున్నాం**

**రైతులు సేంద్రియ వ్యవసాయం వైపు మళ్లాలి**

**ఆంధ్రాను మించి తెలంగాణలో ధాన్యం దిగుబడి**

**వైకాపా హయాంలో రైతులకు నానా కష్టాలు**

**లింగగుట్లో అన్నదాత సుఖీభవ నిధులు విడుదల**

**రైతులకు అండగా ఉంటామని ప్రకటించిన చంద్రబాబు**




**పల్నాడు, జూన్20(క్విక్ టుడే న్యూస్):** రైతులకు ఏటా రూ.20 వేలు ఇస్తామని హామీ ఇచ్చి.. దాన్ని నిలబెట్టుకున్నా మని సీఎం చంద్రబాబు అన్నారు. రైతు బాగుంటేనే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బాగుంటుందన్నారు. పల్నాడు జిల్లా చిలకలూరిపేట మండలం లింగంగుంట్లలో 'పీఎం కిసాన్` అన్నదాత సుఖీభవ' నిధులను విడుదల చేసిన అనంతరం ముఖ్యమంత్రి ప్రసంగించారు. నిధుల విడుదలకు సంబంధించి రైతులు తమ ఫోన్ ద్వారా వచ్చాయో లేదో చూసి చెప్పాలన్నారు. అక్కడే రైతులు సెల్‌ఫోన్లు ఊపుతూ వచ్చాయని సైగలు చేశారు. టెక్నాలజీ పెరగడంతో క్షణాల్లో వ్యవహారం తెలిసిపోతోందన్నారు. కూటమి ప్రభుత్వానికి అధికారం కట్టబెట్టినందుకు తాము నమ్మకంగా పనిచేస్తున్నామని అన్నారు. వైకాపా హయాంలో అన్నదాతలు అనేక సమస్యలు ఎదుర్కొన్నారని తెలిపారు. ప్రజలను కష్టాల్లోకి నెట్టడం తప్ప గొడ్డలి పార్టీకి మరేమీ తెలియదని విమర్శించారు. ఇవాళ యోగా, స్వచ్ఛాంధ్ర, అన్నదాత సుఖీభవ.. ఇలా మూడు మంచి కార్యక్రమాల్లో పాల్గొన్నాను. నా జీవితంలో ఇవాళ్టికి మించిన ఆనందం మరొకటి లేదన్నారు. గత ప్రభుత్వం ఆర్థిక విధ్వంసం సృష్టించింది. విధ్వంసం నుంచి వికాసంవైపు తీసుకెళ్తామని మేం హామీ ఇచ్చాం. సంపద సృష్టించి.. రైతుల కష్టాలు తీరుస్తామని చెప్పాం. అన్నదాతలకు ప్రతి విషయంలో అండగా ఉన్నాం. బటన్ నొక్కగానే 99.8 శాతం మంది రైతులకు నిధులు జమయ్యాయి. గతంలో ధాన్యం కొని ఆరు నెలలైనా డబ్బులు వచ్చేవి కావు. మా ప్రభుత్వం 48 గంటల్లోనే డబ్బులు ఇస్తోందన్నారు. ఒకప్పుడు ఆంధ్ర అంటే వరి.. తెలంగాణ అంటే మెట్ట పొలాలు. ఇప్పుడు ఆంధ్రాను డామినేట్ చేసి తెలంగాణ వరిని పండిస్తోంది. మనం ప్రకృతి సేద్యం వైపు మళ్లాలి. ఎక్కువ రసాయనాలు వినియోగిస్తే.. ఇతర దేశాలు మన ఉత్పత్తులను దిగుమతి చేసుకోవు. రైతులకు లాభసాటిగా ఉండాలని పామాయిల్ పంటను ప్రోత్సహిస్తున్నాం. రాయలసీమ హార్టికల్చర్ హబ్‌గా మారింది. సంజీవని ప్రాజెక్టు ద్వారా అందరి ఆరోగ్యాన్ని కాపాడుతాం అని చంద్రబాబు అన్నారు. 'పీఎం కిసాన్` అన్నదాత సుఖీభవ' కింద తొలి విడతగా 46.85 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.7 వేల చొప్పున రూ.3,125 కోట్లు జమయ్యాయి. పశ్చిమ బెంగాల్‌లో ప్రధాని మోదీ పాల్గొన్న పీఎం` కిసాన్ నిధుల విడుదల కార్యక్రమాన్ని రైతులతో కలిసి ముఖ్యమంత్రి వర్చువల్‌గా వీక్షించారు. లింగంగుంట్లలో ప్రజావేదిక సభ వద్ద ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించారు. ప్రాసెసింగ్ ప్లాంట్లు, వర్మీకంపోస్ట్ తయారీ గురించి అడిగి తెలుసుకున్నారు. జాతీయ నూనెగింజలు, ఆయిల్‌పామ్ మిషన్ ప్రదర్శనలను తిలకించారు. ఈ కార్యక్రమంలో మంత్రి అచ్చన్నాయుడు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# దేశానికి ఆధ్యాత్మిక హబ్‌గా ఆంధ్రప్రదేశ్

**యోగాకు గుర్తింపు తెచ్చిన ఆధ్యాత్మిక వేత్త బాబా రాందేవ్**

**ఉండవల్లి గుహల వద్ద అంతర్జాతీయ యోగా నిర్వహణ**

**బాబాతో కలసి ఆసనాలు వేసిన చంద్రబాబు**

**చంద్రబాబు విజనరీ నేత అన్న బాబా రాందేవ్**



**అమరావతి, జూన్20(క్విక్ టుడే న్యూస్):** దేశానికి ఆధ్యాత్మిక హబ్‌గా ఆంధ్రప్రదేశ్ మారనుందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని రాజధాని అమరావతిలోని ఉండవల్లి గుహల వద్ద యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. రాందేవ్ బాబా శిక్షణలో జరుగుతున్న యోగా సాధనను తిలకించారు. ఈ సందర్భంగా వివిధ రకాల యోగా పక్రియలను రాందేవ్ బాబా సీఎంకు వివరించారు. బాబారామ్‌దేవ్‌తో కలిసి సీఎం యోగా సాధన చేశారు. రామ్‌దేవ్ శిక్షణలో జరుగుతున్న యోగా సాధనను తిలకించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. యోగాకు.. రాందేవ్ బాబా మంచి గుర్తింపు తీసుకొచ్చారన్నారు. యోగా సాధనతో ఆయన అద్భుతాలు సృష్టిస్తున్నారని కొనియాడారు. ఆయన శిక్షణలో యువత యోగాసనాలు అద్భుతంగా ఉన్నాయన్నారు. ప్రస్తుతం సమాజంలో యువత చాలా ఒత్తిడితో ఉందన్న సీఎం.. ఆధ్యాత్మికతతో కూడిన సాంకేతికత చాలా అవసరమన్నారు. ప్రపంచ వ్యాప్తంగా 190 దేశాలు యోగాను అనుసరిస్తున్నాయని వివరించారు. బాబారామ్‌దేవ్ ఏదైనా చేయగలరన్నారు. యోగాకు.. రామ్‌దేవ్ మంచి గుర్తింపు తీసుకొచ్చారని కొనియాడారు. యోగా మన సంప్రదాయం, విజ్ఞానం, వారసత్వ సంపద అని చెప్పుకొచ్చారు. ప్రస్తుత సమాజంలో యువత చాలా ఒత్తిడితో ఉందని సీఎం అన్నారు. ఆధ్యాత్మికతతో కూడిన సాంకేతికత చాలా అవసరమని తెలిపారు. దేశానికి ఆధ్యాత్మిక హబ్‌గా ఏపీ మారనుందని పేర్కొన్నారు. ఉండవల్లి కొండల వద్ద యోగా.. చాలా అందమైన ఆలోచన అని అన్నారు. అమరావతి కోసం 29 వేల మంది రైతులు 33 వేల ఎకరాలు ఇచ్చారని తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ యునైటెడ్ నేషన్స్‌ను ఒప్పించి ప్రపంచ యోగా దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారని తెలిపారు. ప్రకృతి సేద్యాన్ని ప్రోత్సహిస్తున్నామని చెప్పారు. 20 లక్షల ఎకరాల్లో రైతులు ప్రకృతి వ్యవసాయం చేస్తున్నారని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతం 31శాతం ఉన్న పచ్చదనాన్ని 50 శాతానికి పెంచడమే లక్ష్యంగా కృషి చేస్తున్నామన్నారు. రాందేవ్‌బాబా మాట్లాడుతూ.. అభివృద్ధి, విజన్ కలిగిన సీఎం.. చంద్రబాబు అని కితాబిచ్చారు. ప్రధాని వికసిత్ భారత్ లక్ష్యాలకు అనుగుణంగా సీఎం కృషి చేస్తున్నారన్నారు. రాష్ట్ర వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు దేశంలోనే విజన్ ఉన్న నాయకుడని అన్నారు. గత 30 సంవత్సరాలుగా చంద్రబాబు ఏం అడుగుతారో.. తాము అది చేస్తున్నామని తెలిపారు. యోగా మన సంస్కృతి, సంప్రదాయాల్లో భాగమని రామ్‌దేవ్ బాబా తెలిపారు. సీఎం చంద్రబాబు నాయుడు అందర్నీ సమానంగా చూస్తారని.. అందుకే ప్రజలు ఆయన్ను దేవుడిలా భావిస్తారన్నారు. అమరావతి దేవతల రాజధాని అని.. ఇక్కడ 40 శాతం పచ్చదనం, 60 శాతం నిర్మాణాలు ఉంటాయన్నారు. ఇది దేవ భూమి అని వెల్లడించారు. స్విట్జర్లాంట్ కోసం వెళ్లాల్సిన అవసరం లేదని... ఆంధ్రప్రదేశ్ వస్తే చాలని చెప్పారు. ఇక్కడి మామిడికాయలు, అరటిపండ్లు చాలా బాగుంటాయని.. ఎందుకంటే వాటిని సహజ సిద్ధంగా పండిస్తారని తెలిపారు. ఈసారి అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని 'యోగా ఫర్ హెల్తీ ఏజింగ' పేరుతో నిర్వహిస్తున్నామని రామ్‌దేవ్ బాబా పేర్కొన్నారు.

### బాల్య వివాహాలు లేని తెలంగాణ కోసం కృషి

**బాలలహక్కుల పరిరక్షణ కమిటీ కృషి చేయాలి**

**సమీక్షా సమావేశంలో మంత్రి సీతక్క సూచన**



**హైదరాబాద్, జూన్20(క్విక్ టుడే న్యూస్):** తెలంగాణను బాల్య వివాహ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దాలని మంత్రి సీతక్క సూచించారు. అలాగే పిల్లల రక్షణ చర్యలను మరింత బలోపేతం చేయడం, పిల్లలపై జరుగుతున్న దుర్వినియోగం మరియు పోక్సో కేసులను తగ్గించేందుకు విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఆధ్వర్యంలో మిషన్ వాత్సల్య మరియు సక్షమ్ అంగన్‌వాడీ కార్యక్రమాలపై రాష్ట్ర స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ గౌరవ అధ్యక్షురాలు సీతా దయాకర్ రెడ్డి అధ్యక్షత వహించారు. గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్, గ్రామీణ నీటి సరఫరా మరియు మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క) ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తెలంగాణ ప్రభుత్వం మహిళలు మరియు పిల్లల సంక్షేమం కోసం అమలు చేస్తున్న వివిధ పథకాల గురించి మంత్రి వివరించారు. బాల్య వివాహాలు ఇంకా కొన్ని ప్రాంతాల్లో జరుగుతున్నందున వాటిని నివారించాలన్నారు. శాఖలోని ప్రతి అధికారి మరియు సిబ్బంది వాటి నివారణకు కృషి చేసి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అనితా రామచంద్రన్ సమావేశంలో పాల్గొని, మహిళలు మరియు పిల్లల సంక్షేమానికి సంబంధించిన విధానాలను సమర్థవంతంగా అమలు చేయడానికి అధికారులు తమ అత్యుత్తమ సామర్థ్యంతో పనిచేయాలని సూచించారు.

### నగరంలో పలుచోట్ల భారీ వర్షం

**జలమయమైన లోతట్టు ప్రాంతాలు**



**హైదరాబాద్, జూన్20(క్విక్ టుడే న్యూస్):** భాగ్యనగరంలో శనివారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. ఉరుములు, మెరుపులతో కూడిన వాన పడుతుండటంతో పలు ప్రాంతాలు నీటమునిగాయి. లోతట్టు ప్రాంతాల్లోని ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. లోతట్టు ప్రాంతాలు పూర్తిగా నీట మునిగిపోగా, ప్రధాన రహదారులపైకి భారీగా వరద నీరు వచ్చి చేరింది. దీంతో వాహనదారులు, స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. నగరంలోని బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, ఫిలింనగర్, మాదాపూర్, గచ్చిబౌలి, హైటెక్ సిటీ పంజాగుట్ట, బేగంపేట్, ఖైరతాబాద్, అమీర్‌పేట్, కూకట్‌పల్లి, దిల్‌సుఖ్‌నగర్, మలక్‌పేట్, టోలిచౌకి వంటి పలు ప్రాంతాల్లో వర్షం కురుస్తోంది. జీహెచ్‌ఎంసీ సిబ్బంది రంగంలోకి దిగి సహాయక చర్యలు చేపట్టారు. భారీ వర్షం కారణంగా భాగ్యనగరంలో ట్రాఫిక్ వ్యవస్థ పూర్తిగా స్తంభించిపోయింది. ఐటీ కారిడార్ పరిధిలోని మాదాపూర్, గచ్చిబౌలి, హైటెక్ సిటీ రోడ్లతో పాటు పంజాగుట్ట, అసెంబ్లీ పరిసర ప్రాంతాలు, సికింద్రాబాద్ పరిధిలో కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. ద్విచక్ర వాహనదారులు వర్షంలో తడుస్తూ తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఆఫీసుల నుంచి ఇళ్లకు వెళ్లే ఉద్యోగులు గంటల తరబడి ట్రాఫిక్‌లోనే చిక్కుకు పోయారు. పరిస్థితిని సమీక్షించిన నగర పాలక సంస్థ, ట్రాఫిక్ పోలీసులు ప్రజలకు పలు సూచనలు చేశారు. త్యవసరమైతే తప్ప ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావద్దని అధికారులు హెచ్చరించారు. ముఖ్యంగా లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, విద్యుత్ స్తంభాలు, తెరిచి ఉన్న మ్యాన్‌హోల్స్‌కు దూరంగా ఉండాలని సూచించారు.

RNI NO : TELTEL/2023/86487

క్విక్ టుడే

QUICK TODAY

ఆదివారం జూన్ 21, 2026

quicktodaynews.com



## స్ప్రింగ్ వ్యాలీ గ్లోబల్ స్కూల్‌లో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం



**జనగామ, జూన్ 20 (క్విక్ టుడే న్యూస్):**

జనగామ బాలాజినగ ర్.స్థానిక స్ప్రింగ్ వ్యాలీ గ్లోబల్ స్కూల్‌లో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని శనివారం పాఠశాల యాజమాన్యం, సిబ్బంది, విద్యార్థులు అత్యంత వైభవంగా, ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయుల పర్యవేక్షణలో వివిధ రకాల యోగాసనాలను ప్రదర్శించి అందరినీ ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన పాఠశాల చైర్మన్ శ్రీ నలుసాని తిరుపతి రెడ్డి, ప్రిన్సిపాల్ శ్రీ రావుల ఉపేందర్ బాబు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శ్రీ రావుల ఉపేందర్ బాబు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మానసిక ప్రశాంతతకు, శారీరక దృఢత్వానికి యోగా ఎంతో దోహదపడుతుందని అన్నారు. భారతదేశంలో జన్మించిన యోగా విశిష్టతను ప్రపంచ దేశాలన్నీ గుర్తించి, నేడు అంతర్జాతీయ పండుగగా జరుపుకోవడం మన దేశానికి గర్వకారణమని యోగా చరిత్రను, దాని గ్లోబల్ ప్రాముఖ్యతను వివరించారు. ప్రతి ఒక్కరూ రోజువారీ జీవితంలో యోగాను ఒక భాగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

పాఠశాల చైర్మన్ శ్రీ నలుసాని తిరుపతి రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల్లో ఏకాగ్రత, క్రమశిక్షణ పెరగడానికి యోగా ఎంతో ఉపయోగపడుతుందని, చదువుతో పాటు విద్యార్థుల ఆరోగ్యానికి తమ పాఠశాల ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. ఈ వేడుకల్లో పాఠశాల చైర్మన్, ప్రిన్సిపాల్‌తో పాటు ఉపాధ్యాయ బృందం, సిబ్బంది మరియు విద్యార్థులు అత్యంత ఉత్సాహంగా పాల్గొని యోగా దినోత్సవాన్ని విజయవంతం చేశారు.

## ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణకు రాజకీయ పార్టీల సహకారం అవసరం

### అడిషనల్ కలెక్టర్, ఈఆర్ఓ పిలుపు



**పాలకుర్తి జూన్ 20 (క్విక్ టు డే న్యూస్ ):**

పాలకుర్తి అసెంబ్లీ నియోజకవర్గ ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను పారదర్శకంగా, లోపరహితంగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీలు పూర్తి స్థాయిలో సహకరించాలని పాలకుర్తి నియోజకవర్గ ఓటర్ల నమోదు అధికారి (ఈఆర్ఓ), అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) కోరారు. శనివారం జిల్లా కేంద్రంలో పాలకుర్తి నియోజకవర్గానికి సంబంధించిన గుర్తింపు పొందిన అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో అడిషనల్ కలెక్టర్ ప్రత్యేక సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమానికి సంబంధించిన కీలక అంశాలను వివరించారు. ప్రతి రాజకీయ పార్టీ తమ పరిధిలోని అన్ని పోలింగ్ కేంద్రాలకు బూత్ లెవెల్ ఏజెంట్లను (బీఎల్ఏలు) వెంటనే నియమించి, వారి జాబితాలను అధికారులకు అందజేయాలని సూచించారు. బీఎల్ఏలు స్థానిక బూత్ లెవెల్ అధికారులతో (బీఎల్వోలు) సమన్వయంతో పనిచేస్తూ ఓటర్ల జాబితా సవరణలో కీలక పాత్ర పోషించాలని తెలిపారు. అర్హత కలిగిన 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరిని ఓటరుగా నమోదు చేసేందుకు రాజకీయ పార్టీలు చొరవ తీసుకోవాలని, ముఖ్యంగా యువతను ఓటరు నమోదు ప్రక్రియలో భాగస్వాములను చేయాలని కోరారు. ఫారమ్-6 ద్వారా కొత్త ఓటర్ల నమోదు చేపట్టాలని సూచించారు. మరణించిన వారి పేర్లు, శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు వలస వెళ్లిన వారి వివరాలను ఫారమ్-7 ద్వారా జాబితా నుంచి తొలగించేందుకు సహకరించాలని తెలిపారు. అలాగే పేర్లు, ఫోటోలు, చిరునామాల్లో ఉన్న తప్పులను సరిదిద్దేందుకు ఫారమ్-8 ద్వారా దరఖాస్తులు సమర్పించేలా ప్రజల్లో అవగాహన కల్పించాలని కోరారు. ఓటర్ల జాబితాలో ఎలాంటి అక్రమాలకు తావులేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే ప్రత్యేక సవరణ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని స్పష్టం చేశారు. రాజకీయ పార్టీలు సమర్పించే క్లెయిములు, అభ్యంతరాలను నిబంధనల ప్రకారం క్షేత్రస్థాయిలో పరిశీలించి తుది నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. ఈ సమావేశంలో పాలకుర్తి నియోజకవర్గ పరిధిలోని వివిధ మండలాల తహశీల్దార్లు, ఎన్నికల విభాగం అధికారులు, సిబ్బంది, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రతినిధులు పాల్గొన్నారు.ం

# గ్యాస్ ఏజెన్సీ దోపిడీని అరికట్టండి..!

### గ్యాస్ ఏజెన్సీ దోపిడీని అరికట్టండి..!

### డెలివరీ పేరుతో వినియోగదారులను దోచేస్తున్న గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలి

### సామాజిక కార్యకర్త, న్యాయవాది కర్నె రవి...

**పినపాక ఆర్ సీ జూన్ 20, (క్విక్ టు డే న్యూస్).**

పినపాక నియోజకవర్గం లోని హెచ్ పీ, భారత్ గ్యాస్, అలాగే జిసిసి ఆధ్వర్యంలో నడిచే ఇండియన్ గ్యాస్ ఏజెన్సీలలో నిర్వాహకులు డోర్ డెలివరీ పేరుతో వినియోగదారుల నుండి ముక్క పిండి అక్రమ వసూళ్లకు పాల్పడు తున్నారని, అలాగే అశ్వాపురం మండలం లోని అభిరామ్ గ్యాస్ ఏజెన్సీలో ఇ కే వై సీ పేరుతో వినియోగదారుల నుంచి అక్రమం గా డబ్బులు వసూలు చేస్తున్నారనే ఆరో పణలపై సంబంధిత అధికారులు వెంటనే విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని సామాజిక కార్యకర్త, న్యాయవాది, కర్నె రవి డిమాండ్ చేశారు. శనివారం ఆయన కార్యాలయంలో ఏర్పా టు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లా డారు. ప్రభుత్వం నిర్దేశిత ధరలకు గ్యాస్ కొనుగోలు చేస్తున్న వినియోగ దారులకు డెలివరీ పేరుతో ఒక్కో గ్యాస్ పై రూ. 50 నుండి 100 రూపాయలు అదన పు డబ్బులను వసూలు చేయడం,అభిరామ్ హెచ్.పీ గ్యాస్ ఏజెన్సీ లో గ్యాస్ కనెక్షన్‌కు సంబంధించిన ఇ కే వై సీ ప్రక్రియ నిర్వహించేందుకు వినియోగదారుల నుంచి 200 రూపాయలు అదనపు చార్జీలు వసూలు చేయడం సరైన విధానం కాదని ఆయన పేర్కొన్నారు. అలాగే ఈ, కె వై సీ పూర్తయిన తర్వాత అవసరం లేకపోయినా గ్యాస్ పైపులను వినియోగ దారులకు అందిస్తూ అదనపు భారం మోపుతు న్నారని ఆరో పించారు. ప్రభుత్వ సేవలను ప్రజలకు పారదర్శకంగా అందించాల్సిన సమయం లో కొందరు నిర్వాహకులు నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించడటంతో సామాన్య మధ్య తరగతి ప్రజలు అదనపు భారంతో ఆర్థికంగా నష్టపోతారని కర్నె రవి అన్నా రు. ఈ అంశంపై పౌరసరఫరాల శాఖ, ఆయిల్ కంపెనీల ఉన్నతాధికారులు స్పందించి వాస్తవాలను వెలికి తీసి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వినియోగదారుల హక్కులను కాపాడేందుకు అధికారులు ప్రత్యేక దృష్టి సారించి, గ్యాస్ సిలిండర్ పై అదనపు వసూళ్ల, పేరుతో జరిగే మోసాన్ని అరికట్టాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అంతేగాక కొందరు గ్యాస్ నిర్వాహకులు బ్లాకు మార్కెట్ లొ ఒక్కో సిలిండర్ 15 వందల నుండి 2000 రూపాయలకు విక్ర యిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల అవసరాలను ఆసరాగా చేసుకుని అక్రమ వసూళ్లు చేయడం సహించరానిది. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఇప్పటికైనా సివిల్ సప్లై డిటి తక్షణమే స్పందించి గ్యాస్ ఏజెన్సీ లలో తనిఖీలు నిర్వహించా లని, ప్రజలకు అందుబాటులో గ్యాస్ ధరలను ఉంచా లన్నారు. లేనిచో జిల్లా ఉన్నతాధికారు లకు ఫిర్యాదు చేస్తామని తెలిపారు.

# కోమటిరెడ్డి రామలక్ష్మారెడ్డి మృతికి కాంగ్రెస్ నాయకుల నివాళి

**నార్కట్ పల్లి, జూన్ 20 ( క్విక్ టుడే న్యూస్ ):**



:మండలంలోని బ్రాహ్మణవెల్లెంల కొత్తగూడెం గ్రామానికి చెందిన కోమటిరెడ్డి నర్సిరెడ్డి తాత, సబ్ రిజిస్ట్రార్ కోమటిరెడ్డి వేణుగోపాల్ రెడ్డి తండ్రి అయిన కోమటిరెడ్డి రామలక్ష్మారెడ్డి మరణించడంతో శనివారం ఆయన పార్థివ దేహానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నార్కట్ పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య, మాజీ ఎంపీటీసీ కోమటిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, సర్పంచ్ చిరుమర్తి ధర్మయ్య, కోమటిరెడ్డి నర్సిరెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అలాగే కాంగ్రెస్ నాయకులు పల్లె నరేందర్ రెడ్డి, సోమనబోయిన యాదయ్య, గుత్తా నరేందర్ రెడ్డి, కోమటిరెడ్డి కృష్ణారెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి (గడ్డం), బొడిగె స్వామి, వార్డు సభ్యులు సోమనబోయిన మధు, గూడూరు కృష్ణారెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు సోమనబోయిన లక్ష్మణ్, చాడ రాజు రెడ్డి, విశ్వనాధుల గణేష్, కొండ అనిల్ తదితరులు పాల్గొని మృతునికి నివాళులర్పించారు. మృతుని ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, ఆయన కుటుంబ సభ్యులకు ఈ విషాదాన్ని తట్టుకునే ధైర్యాన్ని ప్రసాదించాలని నాయకులు ఆకాంక్షించారు.


# ఘనంగా సుధా హై స్కూల్‌లో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు

### 'యోగా డే ' ఆకృతిలో కూర్చొని యోగ ప్రాధాన్యాన్ని చాటిన విద్యార్థులు

### చిన్నారుల సమిష్టి కృషికి ప్రశంసల వెల్లువ

### వందలాది మంది విద్యార్థులతో అద్భుత యోగా ఆకృతి






**పాలకుర్తి, జూన్ 20 (క్విక్ టు డే న్యూస్ ):**

ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి యోగే పునాది అని చాటిచెబుతూ, భారతీయ సంస్కృతి వైభవాన్ని ప్రతిబింబించేలా పాలకుర్తిలోని సుధా హై స్కూల్ విద్యార్థులు అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. చిన్నారుల ఉత్సాహం, క్రమశిక్షణ, సమిష్టి కృషి కలిసివచ్చి యోగ ప్రాధాన్యాన్ని ప్రతిధ్వనించే అద్భుత దృశ్యాన్ని ఆవిష్కరించాయి.

వందలాది మంది విద్యార్థులు ఒకే తాటిపై నడుస్తూ "యోగా డే " ఆకృతిలో కూర్చొని యోగపై తమ అభిమానం, అవగాహనను వినూత్నంగా వ్యక్తపరిచారు. చిన్నారుల చేతులతో సాకారమైన ఈ అక్షర రూపకల్పన ప్రతి ఒక్కరినీ ఆశ్చర్యపరిచింది. యోగ కేవలం వ్యాయామం మాత్రమే కాదని, అది శరీరానికి శక్తిని, మనసుకు ప్రశాంతతను, జీవితానికి క్రమశిక్షణను అందించే మహోన్నత సాధనమని విద్యార్థులు తమ ప్రదర్శన ద్వారా హృదయాలను తాకే సందేశాన్ని అందించారు. పాఠశాల ప్రిన్సిపాల్ రాపాక విజయ్ కుమార్ మాట్లాడుతూ, ఆధునిక జీవనశైలిలో పెరుగుతున్న ఒత్తిడిని జయించడానికి యోగ ఉత్తమ మార్గమని పేర్కొన్నారు. విద్యార్థులు ప్రతిరోజూ యోగాభ్యాసం చేస్తే శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఏకాగ్రత, ఆత్మవిశ్వాసం కూడా పెంపొందుతాయని అన్నారు. డైరెక్టర్ నీలిమ మాట్లాడుతూ, ప్రపంచానికి భారతదేశం అందించిన అమూల్యమైన వరం యోగ అని, చిన్ననాటి నుంచే యోగను జీవితంలో భాగంగా చేసుకోవడం ద్వారా ఆరోగ్యకరమైన భవిష్యత్తును నిర్మించుకోవచ్చని సూచించారు. వ్యాయామ ఉపాధ్యాయుడు పెంతల శరత్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు భాస్కర్, సతీష్, దొంగరి సురేష్, నరేష్, జయశ్రీ, సదాలక్ష్మి, రమ్య, అనిత, మమత పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు. చిన్నారుల చిరునవ్వుల్లో యోగ సందేశం మెరిసింది...వారి సమిష్టి కృషిలో ఆరోగ్య భారతం ప్రతిబింబించింది...సుధా హై స్కూల్ ప్రాంగణం యోగ స్ఫూర్తితో నిండిపోయింది.



# విద్యా వెలుగుల వైపు చిన్నారుల తొలి అడుగులు"

### " ఘనంగా అక్షరాభ్యాస కార్యక్రమం"

### చిన్నారులకు ఆశీర్వచనాలు అందించిన విద్యాశాఖాధికారి

### అమ్మ ఒడి నుంచి అక్షరాల లోకానికి చిన్నారుల ప్రయాణం

**పెద్దతండ, జూన్ 20(క్విక్ టు డే న్యూస్ )**

:పాలకుర్తి మండలం లోని ఎంపీపీ పాఠశాల పెద్దతండ (కె)లో 1వ తరగతిలో చేరిన నూతన విద్యార్థి, విద్యార్థినులకు శనివారం అక్షరాభ్యాస కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. చిన్నారుల విద్యా జీవితానికి తొలి అడుగుగా నిర్వహించిన ఈ కార్యక్రమం ఆనందోత్సాహాల మధ్య సాగింది. ఈ కార్యక్రమానికి మండల విద్యాశాఖాధికారి పోతుగంటి నర్సయ్య ముఖ్య అతిథిగా హాజరై చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించి ఆశీర్వదించారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ రవీందర్, పాఠశాల నిర్వహణ కమిటీ (ఎస్ ఎంసీ ) చైర్మన్ అశ్విని, సభ్యురాలు సునీత పాల్గొని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు డి. మంజుల మాట్లాడుతూ చిన్నారుల భవిష్యత్‌కు బలమైన పునాది వేసే దిశగా పాఠశాలలో నాణ్యమైన విద్యను అందిస్తున్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శేషు, అనీల్, నవీన్, అంగన్‌వాడీ టీచర్లు సరోజన, మీనా, వార్డు సభ్యులు, తల్లిదండ్రులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.





RNI NO : TELTEL/2023/86487

# క్విక్ టుడే QUICK TODAY

ఆదివారం జూన్ 21, 2026 quicktodaynews.com


ఎండల నుంచి ఉపశమనం..

## పాలకుర్తి మండలంలో వర్షం

ఉరుములు, మెరుపులతో తడిసిన పాలకుర్తి మండలం

రైతులకు ఆశలు రేపిన వర్షం.. పాలకుర్తిలో జల్లులు కాదు జోరు వాన!





**పాలకుర్తి, జూన్ 20(క్విక్ టు డే న్యూస్ ):**

పాలకుర్తి మండలంలోని పలు గ్రామాల్లో శనివారం సాయంత్రం ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. మధ్యాహ్నం వరకు ఎండ తీవ్రంగా ఉండగా, సాయంత్రం ఒక్కసారిగా వాతావరణం మారి నల్లని మేఘాలు కమ్ముకున్నాయి. అనంతరం ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురవడంతో ప్రజలు ఉపశమనం పొందారు.వర్షం కారణంగా రహదారులపై వర్షపు నీరు నిలిచిపోగా, వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అయితే ఇటీవల పెరిగిన ఉష్ణోగ్రతల నుంచి ప్రజలకు ఉపశమనం లభించింది. రైతులు మాత్రం ఈ వర్షం పంటలకు కొంత మేర ఉపయోగపడుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## కుటుంబ కలహాలతో వ్యక్తి ఆత్మహత్య

**శివ్వంపేట, జూన్ 20 (క్విక్ టు డే న్యూస్):**



శివ్వంపేట మండలం పోతుల బోగుడా గ్రామంలో కుటుంబ కలహాల నేపథ్యంలో ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన శనివారం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన చాకలి లక్ష్మయ్య తన నివాసంలో ఉరివేసుకుని మృతి చెందాడు. కుటుంబ సమస్యలతో మనస్తాపానికి గురై ఈ దారుణానికి పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## ఆసుపత్రిపై దాడి చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలి

కాకతీయ హాస్పటల్ మేనేజింగ్ డైరెక్టర్ హరి ప్రకాష్




**మేడిపల్లి, జూన్20(క్విక్ టుడే న్యూస్):**


హాస్పిటల్ పై దాడి చేసి, సిబ్బందిని గాయపర్చిన వారిని కఠినంగా చట్టప్రకారం శిక్షించాలని కాకతీయ ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ హరి ప్రకాష్ డిమాండ్ చేశారు. శనివారం మేడిపల్లిలోని పీఅండ్ టీ కాలనీలో ఉన్న కాకతీయ హాస్పటల్‌లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈనెల 3న అర్ధరాత్రి పేషంట్ ఆర్. వెంకట్ రెడ్డి(72) శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది పడుతూ తమ కాకతీయ ఆసుపత్రిలో చేరారని తెలిపారు. వెంటనే పేషెంట్‌కు ఐసీయూలో మెరుగైన వైద్య చికిత్సలు అందించామని అన్నారు. రోగి ఆరోగ్యం నిలకడగా ఉన్నప్పటికీ మళ్లీ ఒక్కసారిగా పరిస్థితి విషమించడంతో ఈనెల 13న మరణించినట్లు తెలిపారు. మానవత్వంతో పూర్తిగా డబ్బులు చెల్లించకున్నా రోగికి మెరుగైన వైద్యం చేశామని అన్నారు. ప్రాణం కాపాడేందుకు తమవంతు శక్తి మేరకు ప్రయత్నం చేశామని అయినా అతడు మరణించినట్లు తెలిపారు. రోగి నుంచి తమకు బకాయిలు రావాల్సి ఉండగా మృతుడి బంధువులు హాస్పటల్ సిబ్బందిపై దాడి చేసి మృతదేహాన్ని బలవంతంగా తీసుకెళ్లారని తెలిపారు. ఈ ఘటనపై మేడిపల్లి పోలీసులకు ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారని తెలిపారు. ఆస్పత్రి పై దాడికి పాల్పడిన నిందితులను కఠినంగా శిక్షించాలని, ఇటువంటి ఘటనలు మరోసారి పునరావృతం కావొద్దని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కే అశోక్ కుమార్, డాక్టర్ ఎం వి ప్రసాద్, డాక్టర్ వేణుగోపాలరావు, డాక్టర్ మహేష్ రెడ్డి, డాక్టర్ మాధవి తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ విద్యాసంస్థల అధిక ఫీజులపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి

రాష్ట్ర విద్యారంగం అనేక సమస్యలతో సతమతం

**జనగామ, జూన్ 20 (క్విక్ టుడే న్యూస్):**

జనగామ జిల్లాలో ప్రైవేట్ విద్యా సంస్థలు ప్రవేశాల సమయంలో అడ్మిషన్ ఫీజులు,పుస్తకాలు, యూనిఫాం తదితర పేర్లతో అధిక మొత్తాలను వసూలు చేయడం సరికాదు.దీంతో మధ్యతరగతి, పేద కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి.దీని మీద జిల్లా కలెక్టర్ మరియు డీఈవో ప్రత్యేక చర్యలు తీసుకోవాల్సిందిగా మనవి.అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన, ఉపాధ్యాయుల ఖాళీల భర్తీ, నాణ్యమైన విద్యా ప్రమాణాల పెంపుపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలి. ప్రభుత్వ విద్యా వ్యవస్థ బలోపేతం అయినప్పుడే ప్రతి విద్యార్థికి సమాన అవకాశాలు లభిస్తాయి.తెలంగాణ లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 2 సంవత్సరాలు పూర్తి అయిన కూడా ప్రత్యేక విద్యాశాఖ మంత్రి లేకపోవడం ప్రభుత్వ పాఠశాలలు మూతపడటం కళాశాలలో విద్యార్థులకి ఫీజ్ రీయంబర్స్ మెంట్ చెల్లించక పోవడం నిరుద్యోగులకి ఉద్యోగాలు జాబ్ క్యాలెండర్స్ విడుదల చేయకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యాలకి నిదర్శనం.గతంలో 2009 సంవత్సరం లో ఆర్ టి ఈ ఆక్ట్ కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నపుడు తీసుకురావడం జరిగింది.కానీ ఇపుడు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉండి కూడా ప్రైవేట్ విద్యాసంస్థలకి ఊడిగం చేస్తూ ప్రభుత్వ పాఠశాలలను నిర్వీర్యం చేసే ప్రయత్నం చేస్తున్నారు.ఇప్పటికి అయిన ఈ రాష్ట్ర ప్రభుత్వం మొద్దు నిద్ర వీడి వెంటనే ప్రత్యేక తనిఖీలు నిర్వహించి అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్ విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలి. ఫీజుల నియంత్రణకు పారదర్శక విధానాన్ని అమలు చేయడంతో పాటు తల్లిదండ్రుల ఫిర్యాదులను స్వీకరించే ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేయాలి. విద్యను వ్యాపారంగా కాకుండా సామాజిక బాధ్యతగా భావించే విధంగా చర్యలు తీసుకుని, ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందేలా ప్రభుత్వం తక్షణమే నిర్ణయాలు తీసుకోవాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేస్తున్నాము.ఉల్లెంగుల సందీప్‌బిఆర్ఎస్వి జనగామ నియోజకవర్గం మాజీ అధ్యక్షులు బీఆర్ఎస్ పార్టీ జనగామ పట్టణ యూత్ అధ్యక్షులు




# నెల్లుట్ల గణేష్ టౌన్‌షిప్‌లో నీటి ఎద్దడి నివారణ

బోరుబావి వేయించిన సర్పంచ్ నర్సింగ రామకృష్ణ



**జనగామ, జూన్ 20 (క్విక్ టుడే న్యూస్):**

జనగామ జిల్లా లింగాల గణపురం మండలం నెల్లుట్ల గ్రామ పరిధిలోని గణేష్ టౌన్‌షిప్‌లో నెలకొన్న తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించింది. టౌన్‌షిప్ ప్రజల మంచినీటి కొరతను గుర్తించిన సర్పంచ్ నర్సింగ రామకృష్ణ తక్షణమే స్పందించి, సొంత చొరవతో అక్కడ నూతనంగా బోరుబావిని వేయించారు.ఎండకాలం తీవ్రత మరియు భూగర్భ జలాలు తగ్గిపోవడంతో టౌన్‌షిప్ వాసులు గత కొన్ని రోజులుగా నీటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ విషయాన్ని సర్పంచ్ దృష్టికి తీసుకెళ్లగా, ఆయన సానుకూలంగా స్పందించి బోరుబావి పనులను పూర్తి చేయించారు. ఈ సందర్భంగా టౌన్‌షిప్ ప్రజలు సర్పంచ్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో టౌన్‌షిప్ కమిటీ సభ్యులు మరియు గ్రామ ప్రముఖులుగుర్రం బాలరాజు గౌడ్ టౌన్ షిప్ అధ్యక్షులు, గొరిగే సాయిలు వార్డ్ మెంబర్, చిట్ల తిరుమల రెడ్డి ఉపఅధ్యక్షులు, దోర్నాల రమేష్ ప్రధాన కార్యదర్శి, కొయ్యడ రామచంద్రం రిటైర్డ్ ఆబ్కారీ ఎస్ఐ, టౌన్ షిప్ నాయకులు మరియు గ్రామస్తులు అమృత రెడ్డి, ధనంజయ్, అశోక్, నరేష్ రెడ్డి, కోతి రాజు తదితరులు పాల్గొన్నారు.




# నీట్ పరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తి

అభ్యర్థులు హాల్ టికెట్ లోని సూచనలను పక్కాగా పాటించాలి

జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**జనగామ, జూన్ 20 (క్విక్ టుడే న్యూస్):**

నేడు నిర్వహించనున్న నీట్ ప్రవేశ పరీక్షకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తయినట్లు జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఈ సందర్భంగా పరీక్షను పారదర్శకంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు గాను జిల్లాలో మొత్తం రెండు పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇందులో భాగంగా జిల్లా కేంద్రంలోని ఏబీవీ డిగ్రీ కళాశాలలో (396) మంది, పెంబర్తిలోని మహాత్మా జ్యోతి రావు పూలే రెసిడెన్షియల్ పాఠశాలలో (192) మందితో కలిపి మొత్తం (588) మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకానున్నారని తెలిపారు.నీట్ పరీక్ష నేడు మధ్యాహ్నం 2 గంటల నుంచి 5:15 వరకు ఉంటుందన్నారు. అలాగే రెండు పరీక్ష కేంద్రాల్లో మొత్తం (50) మంది ఇన్విజిలేటర్లను నియమించామన్నారు.పరీక్షా కేంద్రాల్లో తాగునీరు, విద్యుత్, మరుగుదొడ్లు, వైద్య శిబిరం వంటి మౌలిక సదుపాయాలు కల్పించామన్నారు.సీ.సీ కెమెరాల పనితీరు పట్ల జాగ్రత్తలు చేపట్టామన్నారు. అభ్యర్థులు ఎటువంటి ఆందోళనకు గురికాకుండా ప్రశాంతంగా పరీక్ష రాయాలన్నారు.పరీక్ష కేంద్రాల వద్ద భద్రతా ఏర్పాట్లు కట్టుదిట్టంగా చేపట్టామని, బయో మెట్రిక్ విధానం, ప్రతి అభ్యర్థిని క్షుణ్ణంగా పరిశీలించాకే పరీక్ష హాలుకు అనుమతి ఉంటుందన్నారు. అభ్యర్థులు పరీక్ష సమయానికి ముందుగానే చేరుకోవాలని, పరీక్ష కేంద్రంలోకి సెల్ ఫోన్లు ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతి లేదని సూచించారు.ఆయా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట పోలీసు బందోబస్తుతో ప్రశ్న, జవాబు పత్రాలు నిర్దేశిత ప్రదేశాలకు చేరుతాయని స్పష్టం చేశారు.



# బ్రహ్మ కుమారీస్ ఆధ్వర్యంలో ఘనంగా యోగా డే

**మేడిపల్లి, జూన్20(క్విక్ టుడే న్యూస్):**

అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని బ్రహ్మ కుమారీస్ ఆధ్వర్యంలో బోడుప్పల్ లోని తిరుమల పద్మావతి గార్డెన్ నందు ధ్యాన-యోగం క్యాంపును నిర్వహించారు. బ్రహ్మకుమారి ఉప్పల్ కేంద్రం ఇంచార్జ్ బి. కె. కాంతి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో యోగ ఆచార్య ప్రొఫెసర్ సదానందాచారి, ధ్యానం నిపుణులు బి కే సునీత దీ దీ యోగాసనాలు, యోగ ముద్రలు, వ్యాయామాలు, ధ్యానం గురించి వివరంగా తెలిపి ప్రాక్టికల్ సాధన,మెడిటేషన్ అనుభూతి చేయించారు .ఇందులో కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ధ్యాన యోగముల ద్వారానే జీవితాంతం ప్రశాంతంగా, వ్యాధులు లేకుండా ఉండవచ్చని వక్తలు చెప్పారు. ప్రతి రోజు ధ్యానం చేస్తే అన్ని సమస్యలను విజయవంతంగాఎదుర్కొనే బలం లభిస్తుందని, రాజయోగా సేవా కేంద్రాల్లో ఉచితంగా మెడిటేషన్ నేర్పిస్తామని బి.కె. కాంతి వివరించారు. ఈ సందర్భంగా ఉస్మానియా మాజీ విసి తిరుమల రావును సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాహుల్, ధ్యాన యోగ శిక్షకులు పాల్గొన్నారు.





RNI NO : TELTEL/2023/86487

# క్విక్ టుడే QUICK TODAY

ఆదివారం జూన్ 21, 2026 quicktodaynews.com



## అంజన్న సన్నిధిలో భక్తుల సందండి



**శివ్వంపేట, జూన్ 20 (క్విక్ టు డే న్యూస్):**

మెదక్ జిల్లా శివ్వంపేట మండలంలోని చాకరిమెట్ల శ్రీ సహకార ఆంజనేయస్వామి ఆలయంలో శనివారం సందర్భంగా భక్తజన సందడి నెలకొంది. ఉదయం నుంచి వివిధ ప్రాంతాలకు చెందిన భక్తులు స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ పూజారులు అభిషేకం, ప్రత్యేక పూజలు ప్రత్యేక హారతి నిర్వహించారు. అనంతరం పక్కనే ఉన్న రామాలయంలో సీతారాముల వారికి అభిషేకం, ప్రత్యేక పూజలు ప్రత్యేక హారతి నిర్వహించారు. సత్యనారాయణ స్వామి మండపంలో భక్తులు సామూహిక వ్రతాలు ఆచరించారు. దాతల సహకారంతో అన్నదానం చేపట్టారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూశామని ఈఓ సార శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఫౌండర్, చైర్మన్ ఆంజనేయశర్మ ప్రధాన అర్చకులు దేవదత్తశర్మ, ప్రభుశర్మ, దేవిశ్రీ, శ్రీహర్ష శ్రీ చరణ్ సిబ్బంది రామకృష్ణ. పాల్గొన్నారు.

### కాంగ్రెస్ వచ్చే కష్టాలు

## తెచ్చే మార్పు అంటే ఇదేనా???

గ్రామాన్ని కాపాడుతాడని సర్పంచిగా ఎన్నుకుంటే

మాకు కాలయముడిగా మారిన మిడ్జిల్ గ్రామ సర్పంచ్.ఎడ్ల శంకర్


బతుకు దెరువు కొరకు ఉన్న డబ్బాలు తొలగిస్తున్నారు

పాలకులకు బానిసగా మారిన పంచాయతీ సెక్రెటరీ సాయన్న

సెక్రెటరీ ట్రాన్స్ఫర్స్ కాకుండా రాజకీయంగా మిడ్జిలోనే ఉన్నారు

ప్రముఖుల విగ్రహాలు కోసం డబ్బాలను తొలగిస్తాం.గ్రామ సర్పంచ్




**జడ్చర్ల జూన్ 20,**

మహబూబ్నగర్ జిల్లా జడ్చర్ల నియోజకవర్గం మిడ్జిల్ మండల కేంద్రంలో బతుకు దెరువు కొరకు డబ్బాలను పెట్టుకొని ఆ జీవనోపాధి చేసుకుంటున్న ప్రజలకు గ్రామ సర్పంచి ఎడ్ల శంకర్, పంచాయతీ సెక్రటరీ సాయన్న కలిసి డబ్బులను తొలగిస్తామని తెలపడం జరిగింది. గతంలో కూడా మిడ్జిల్ నుంచి కొత్తూరు వెళ్లే రహదారిలో డబ్బాలు ఉన్నాయి. అప్పుడున్న అధికారులు సర్పంచి తొలగించి పోస్ట్ ఆఫీస్ ఆవరణలో, కరెంట్ ఆఫీస్ పాల్గొనున్న జాతీయ రహదారిపై మండల ప్రజలు జీవనోపాధి కొరకు డబ్బాలను నిర్మించుకోవడం జరిగింది. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి ప్రజల సమస్యలని పట్టించుకోని వారికి ఏ కష్టం రాకుండా చూడాల్సిన గ్రామ సర్పంచ్ మా పాలిట శాపంగా మారారని డబ్బాలు పెట్టుకొని బ్రతుకుతున్న వారంతా తీవ్రంగా ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గ్రామ సర్పంచ్, గ్రామ సెక్రెటరీ ఇద్దరు గ్రామ అభివృద్ధికి పాటు పడాలి కానీ మా పాలిట కాలయముడు గా మారారని బ్రతుకుతెరువుకు డబ్బాలు పెట్టుకున్న వారంతా తెలపడం జరిగింది.అయితే ఇక్కడ వెంచర్లో అంటే 10 శాతం గ్రామ పంచాయతీకి కేటాయించని వెంచర్లో గ్రామపంచాయతీకి కేటాయిస్తా అన్న స్థలాల్లో అక్రమ కట్టడాలు కడుతున్న వ్యక్తులపైన ఎలాంటి చర్యలు లేవు.గ్రామ సెక్రెటరీకి ఇలాంటివి ఏవి కంటికి ఎందుకు కనపడట్లేదుగ్రామ సర్పంచ్కి ఇలాంటివి అస్సలు తెలియకుండానే జరుగుతున్నాయాపంచాయతీ సెక్రెటరీ అందర్నీ ఆయా శాఖలకు సంబంధించిన అధికారులు స్థాన చలనం చేస్తున్న సమయంలో రాజకీయంగా మిడ్జిల్ పంచాయతీ సెక్రెటరీ సాయన్న మిడ్జిల్ మండల కేంద్రంలో మర్రిచెట్టు లాగా నాటకపోయి అవినీతి కుంభకోణం లో తేలుతున్న గ్రామ పంచాయతీ సెక్రెటరీ సాయన్న,ఇక్కడ అధికారులు వివిధ శాఖల్లో ఉన్న వారంతా స్థాన చలనం చేసుకోకుండా ఉండడానికి ముఖ్య కారణం మిడ్జిల్ మండల కేంద్రంలో అధిక అక్రమ సంపాదన కారణం అంటూ మండల ప్రజలు తెలుపుతున్నారు.కాంగ్రెస్ వచ్చే కష్టాలు తెచ్చే మార్పు అంటే ఇదేనా??? గ్రామాన్ని కాపాడాల్సిన సర్పంచ్ ఏడ్ల శంకర్ మాకు కాల యముడిగా మారారు. బ్రతుకుతెరువు కొరకు డబ్బాలను పెట్టుకొని జీవన ఉపాధి చేసుకుంటున్నా మమ్మల్ని అకస్మాత్తుగా వెళ్ళమంటే ఎక్కడికి వెళ్లాలని బోరున విలపించారు. పాలకులతో కలిసి వారికి అండదండలుగా ఉంటూ పాలకులకు బానిసగా మారిన పంచాయతీ సెక్రెటరీ సాయన్న,ఇలాంటి అధికారుల పైన గ్రామ సర్పంచ్ పైన తక్షణమే జిల్లా అధికారులు స్పందించి వీరి పైన చట్టపరమైన చర్యలు తీసుకొని మాకు న్యాయం చేయగలరని డబ్బాలు పెట్టుకున్న వారంతా పత్రిక రూపకంగా తెలిపారు.

# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**డ్రగ్స్‌లో పట్టుబడితే**

**నాన్‌బెయిలబుల్ కేసు**

**మేడిపల్లి సీఐ జలందర్ రెడ్డి**

**పీ అండ్ టీ కాలనీలో మీ**

**సురక్షపై అవగాహన**







**మేడిపల్లి, జూన్20(క్విక్ టుడే న్యూస్):**

సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని మేడిపల్లి సీఐ జలందర్ రెడ్డి సూచించారు. శనివారం పీ అండ్ టీ కాలనీలో సైబర్ నేరాలు, డ్రగ్స్, గంజాయి నిర్మూలన పట్ల స్థానికులకు మీ సురక్షపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ కాలనీవాసులను ఉద్దేశించి మాట్లాడుతూ.. ప్రస్తుతం సైబర్ మోసాలు పెరుగుతున్నాయని, గుర్తుతెలియని నంబర్ల నుండి వచ్చే లింకులను క్లిక్ చేయవద్దని సూచించారు. ఓటీపీలు, బ్యాంక్ వివరాలు ఎవరికీ చెప్పకూడదన్నారు. ఒకవేళ సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930 హెల్ప్‌లైన్ నంబర్‌కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలని తెలిపారు. ట్రాఫిక్ రూల్స్ పాటించడం: ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను బాధ్యతగా పాటించాలని, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్, కారు డ్రైవర్లు సీట్ బెల్ట్ ధరించాలని సూచించారు. మైనర్లకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపై చట్టపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. యువత డ్రగ్స్ , గంజాయి మాదకద్రవ్యాల బారిన పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని పిలుపునిచ్చారు. కాలనీలో గంజాయి విక్రయించినా, లేదా ఎవరైనా అనుమానాస్పదంగా కనిపించినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. డ్రగ్స్ తీసుకుంటూ పట్టుబడితే నాన్‌బెయిలబుల్ కేసులు నమోదు చేయనున్నట్లు తెలిపారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు పూర్తిగా రహస్యంగా ఉంచబడతాయని హామీ ఇచ్చారు. "ప్రజల భద్రతే ధ్యేయంగా పోలీసులు నిరంతరం శ్రమిస్తున్నట్లు తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణలో, నేరాల నియంత్రణలో కాలనీ ప్రజల సహకారం ఎంతో అవసరం అని, ప్రతి కాలనీల్లో, ఇళ్ల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుని నేరాల తీవ్రత తగ్గించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు నర్సింగ్ రావు, రవి, ఏఎస్ఐ నరసింహారెడ్డి, పి అండ్ టి కాలనీ వాసులు, యువకులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కార్పొరేట్ పేరుతో విద్యా దోపిడీ






**జనగామ, జూన్ 20 (క్విక్ టుడే న్యూస్):**

స్టేషన్ ఘనపూర్ లో కార్పొరేట్ పాఠశాలల పేరుతో విద్యా దోపిడీ యద్దేచ్చగా సాగుతుంది. దీనికి సంబంధిత విద్యాధికారులు సహకరిస్తున్నారని వామపక్ష విద్యార్థి సంఘాలు ఏ ఐ ఎస్ ఎఫ్, ఎస్ ఎఫ్ ఐ ఆరోపించాయి. శనివారం వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో శివునిపల్లి లోని శ్రీచైతన్య పాఠశాల ను సందర్శించారు. ఈ సందర్భంగా వామపక్ష సంఘాల నాయకులు ఏ ఐ ఎస్ ఎఫ్ జిల్లా కన్వీనర్ ఎం డి యునుస్, పస్తం పృథ్వీరాజ్,ఎస్ ఎఫ్ ఐ జిల్లా అధ్యక్షుడు పొదల లవకుమార్ మాట్లాడుతూ స్టేషన్ ఘనపూర్ లో ప్రైవేట్ పాఠశాల లు పుట్టగోడుగుల్లా వెలుస్తున్నాయి అని అన్నారు కనీస అనుమతులు లేకుండా కనీస వసతులు లేకుండా కార్పొరేట్ పేరుతో యాద్దెచ్చగా పాఠశాల లను తెరుస్తున్నారని సిబిఎస్ఈ పర్మిషన్ లేకుండానే సిబిఎస్ఈ అంటూ ప్రచారం చేసుకొని అడ్మిషన్స్ తీసుకుంటున్నారని ఆరోపించారు. సంబంధిత అధికారులు చర్యలు తీసుకోకుండా చోద్యం చూస్తున్నారని అన్నారు. శ్రీచైతన్య అని ఫేక్ పేరుతో పాఠశాలను తెరిచి అమాయక తల్లితండ్రుల నుండి అడ్డగోలుగా ఫీజులు వసూలు చేసి వాళ్ళ రెక్కల కష్టాన్ని దోచుకుంటున్నారని అన్నారు. ఇప్పటికైనా తల్లితండ్రులు ఒకటికి రెండు సార్లు ఆలోచించి తమ పిల్లల్ని పాఠశాల లో జాయిన్ చేయాలనీ కోరారు పర్మిషన్ లేని స్కూల్ లలో చేర్పించి వారి పిల్లల భవిష్యత్తు ను నాశనం చేసుకోవద్దని కోరారు. ఈ కార్యక్రమం లో ఏ ఐ ఎస్ ఎఫ్ నాయకులు నీరటి సంతోష్, బుస్సా రోహిత్, తిరుపతి, ఎస్ ఎఫ్ ఐ నాయకులు భాషాకర్ల మణీత్ రాజ్, రాకేష్, బానోత్ సంతోష్, ఎన్ ఎస్ యూ ఐ నాయకులు జానీబాబా, బి ఆర్ ఎస్ వి నాయకులు లకావత్ చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

### ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు 20 లక్షల

# ఎకరాలకు సాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

## మంత్రి జూపల్లి కృష్ణారావు




**నాగర్ కర్నూల్ జిల్లా జూన్ 20**

సాగునీటి ప్రాజెక్టులన్నీ పూర్తి చేసి రైతుల కలలను సాకారం చేస్తాంముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో ప్రాజెక్టు పనులు వేగవంతంనాగర్‌కర్నూల్ కలెక్టరేట్‌లో సాగునీటి ప్రాజెక్టులపై సమీక్ష సమావేశంభూసేకరణ పెండింగ్ అంశాలపై సమగ్ర చర్చభూ యజమానులకు న్యాయం చేస్తూ పారదర్శకంగా భూసేకరణ పూర్తి చేయాలని అధికారులకు ఆదేశం పాలమూరు జిల్లాను కరువు, వలసల ప్రాంతం నుంచి సస్యశ్యామల ప్రాంతంగా తీర్చిదిద్దడమే లక్ష్యంఈ నెల 3, 4 తేదీల్లో సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా ప్రాజెక్టుల పరిశీలన పాలమూరు-రంగారెడ్డి, కల్వకుర్తి, జూరాల, నెట్టెంపాడు, భీమ ప్రాజెక్టుల పూర్తి ద్వారా కొత్త చరిత్రప్రాజెక్టులు పూర్తయితే లక్షలాది ఎకరాలకు సాగునీరు అందే అవకాశంభూగర్భ జలాలు పెరిగి గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సమస్యలు తగ్గనున్నాయికల్వకుర్తి ఎత్తిపోతల పథకం ద్వారా 4.45 లక్షల ఎకరాలకు సాగునీరు అందించాలన్న లక్ష్యం ప్రస్తుతం మూడు మోటార్ల ద్వారానే నీటి ఎత్తిపోతలు జరుగుతున్నాయని మంత్రి వ్యాఖ్యఎల్లూరు నుంచి నీటి తరలింపు, మోటార్ల ఆధునీకరణకు ప్రణాళిక సిద్ధంరైతులకు నీటి సరఫరాలో అంతరాయం లేకుండా చర్యలు తీసుకుంటాంసాంకేతిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలుపాలమూరు ప్రాంత సాగునీటి ప్రాజెక్టులన్నీ పూర్తవుతాయని ఎంపీ డాక్టర్ మల్లు రవి ధీమాపాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు భూసేకరణకు రూ.650 కోట్లు విడుదల చేసిన ప్రభుత్వంభూసేకరణ ప్రక్రియ వేగవంతమవుతోందని ఎంపీ వెల్లడిరైతులకు న్యాయం, ప్రాజెక్టుల వేగవంతమైన పూర్తి కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందిసాగునీటి ప్రాజెక్టులు రైతుల భవిష్యత్తును మార్చే మహత్తర కార్యక్రమాలుప్రాజెక్టుల పూర్తి ద్వారా వ్యవసాయోత్పత్తి పెరిగి గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతంవలసలు తగ్గి రైతుల ఆదాయం పెరుగుతుందని ప్రజాప్రతినిధుల అభిప్రాయంపాలమూరును సస్యశ్యామల జిల్లాగా మార్చాలన్న ప్రభుత్వ సంకల్పం త్వరలోనే ఫలితాలు ఇస్తుంది.

RNI NO : TELTEL/2023/86487
క్విక్ టుడే
CINEMA
QUICK TODAY
quicktodaynews.com







## ప్రేక్షకులను అలరించేలా చిత్రాలు ఉండాల్సిందే

### డబుల్ ఆక్యుపెన్సీ చిత్ర సక్సెస్ మీట్‌లో ఖుష్బూ


మనం నిర్మించే చిత్రాలు ప్రేక్షకులను అలరించేలా ఉండాలని ప్రముఖ నటి ఖుష్బూ పేర్కొన్నారు. అవ్నీ మÖవీస్ పతాకంపై రూపొందిన 'డబుల్ ఆక్యుపెన్సీ'చిత్రం గతవారం విడుదలై ఘన విజయం సాధించింది. ఈ సక్సెస్‌ను పురస్కరించుకుని తాజాగా చిత్రబృందం చెన్నె నగరంలో సక్సెస్ విÖట్ నిర్వహించింది. ఈ కార్యక్రమంలో ఖుష్బూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా ఆమె ఖుష్బూ మాట్లాడుతూ.. 'చిన్న చిత్రం ఇంతటి సక్సెస్ సాధించడం ఎంతో సంతోషంగా ఉంది. మనం నిర్మించే సినిమా ప్రేక్షకులను అలరించాలి. వారు చెల్లించే డబ్బుకు తగిన విలువ ఉండాలి అని నా భర్త సుందర్ అంటుంటారు. ఈ చిత్రంతో ఆయన మాటలను మేము కూడా నిజం చేశాం. గత కొన్ని రోజులుగా నేను ఎంతో బిజీగా ఉన్నాను. నా పెద్ద కుమార్తె పెళ్ళి పనుల్లో బిజీగా ఉంది. నా భర్త సుందర్ 'పురుషన' షూటింగ్, పెళ్ళి పనుల్లో క్షణం తీరికలేకుండా ఉన్నారు. నా చిన్న కుమార్తె ఈ చిత్ర నిర్మాణ పనులు చూసుకుంది. ఈ సినిమా నిర్మాణంలో పలు ఇబ్బందులు ఎదురైనప్పటికీ, వాటిని ఆమె విజయవంతంగా అధిగమించింది. నా పెద్ద కుమార్తె రెండు చిత్రాల్లో నటిస్తోంది. మరో నాలుగు చిత్రాలకు కమిట్ అయింది. గతంలో ఒక హీరోయిన్.. ప్రేమ, పెళ్ళి వంటి అంశాలపై మాట్లాడేందుకు భయపడేది. ఇప్పుడు కాలంతో పాటు అంతా మారిపోయిందని పేర్కొన్నారు.

### సోషియో ఫాంటసీగా

## నాగబంధం

### ట్రైలర్‌ను విడుదల చేసిన చిత్ర బృందం


యువ నటుడు విరాట్ కర్ణ, గ్లామరస్ బ్యూటీ నభా నటేష్ జంటగా నటిస్తున్న సోషియో ఫాంటసీ అడ్వెంచర్ చిత్రం 'నాగబంధం' ట్రైలర్‌ను చిత్ర బృందం ఘనంగా విడుదల చేసింది. హైదరాబాద్‌లోని ప్రసాద్స్ పిసిఎక్స్ థియేటర్‌లో యనిట్ సభ్యుల సమక్షంలో ట్రైలర్ లాంచ్ ఈవెంట్ జరిగింది. అభిషేక్ పిక్చర్స్, ఎనఐకే స్టూడియోస్ పతాకాలపై కిషోర్ అన్నపురెడ్డి, నిషిత నాగిరెడ్డి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ప్రముఖ నిర్మాత అభిషేక్ నామా కథ, స్క్రీన్‌ప్లే అందించడంతో పాటు ఈ సినిమాతో దర్శకుడిగా మారారు. ట్రైలర్‌లో చూపించిన విజువల్ ఎఫెక్ట్స్ అన్నీ తెలుగు సాంకేతిక నిపుణులే రూపొందించడం విశేషం. పురాతన ఆలయాలు, గ్రాఫిక్స్ విజువల్స్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. మన పురాతన విష్ణు ఆలయాలు, వాటి వెనుక దాగి ఉన్న రహస్యాలు, సనాతన ధర్మం మరియు చారిత్రక అంశాల నేపథ్యంలో మైథాలజీ అడ్వెంచర్ స్పెక్టకిల్‌గా ఈ చిత్రం తెరకెక్కింది. ఈ సినిమాలో విరాట్ కర్ణ శివ తరహా మాస్ లుక్‌లో కనిపించనుండగా, చాలా రోజుల తర్వాత నభా నటేష్ పవర్‌ఫుల్ పాత్రలో మెరవబోతోంది. వీరితో పాటు ఐశ్వర్యా మీనన్, జగపతి బాబు, మహేష్ మంజ్రేకర్, మురళీ శర్మ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. జునైద్ కుమార్, అబీ అందించిన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ ట్రైలర్‌కు భారీ హైప్ తీసుకొచ్చింది. విజువల్‌గా, సాంకేతికంగా ఈ సినిమా థియేటర్లలో ప్రేక్షకులకు గ్రాండ్ ఎక్స్‌పీరియన్స్ ఇస్తుందని, ప్రతి రూపాయి తెరపై స్పష్టంగా కనిపిస్తుందని దర్శకుడు అభిషేక్ నామా తెలిపారు. మన పురాతన ఆలయాలు, వాటి వెనుక ఉన్న చరిత్రను తర్వాత తరాలకు తెలియజేసేలా ఈ సినిమా ఉంటుందని హీరో విరాట్ కర్ణ చెప్పారు. 'నాగబంధం' చిత్రం పాన్ ఇండియా స్థాయిలో తెలుగుతో పాటు మలయాళం, తమిళం, హిందీ భాషల్లో జూలై 3న ప్రేక్షకుల ముందుకు రానుంది.



### కాక్‌టెయిల్-2

## కుటుంబ కథా చిత్రం

షాహిద్ కపూర్ హీరోగా రష్మిక, కృతిసనన్ ప్రధాన పాత్రల్లో నటించిన సినిమా 'కాక్‌టెయిల్ 2' . ఈ ట్రయాంగిల్ లవ్‌స్టోరీ తాజాగా ప్రేక్షకుల ముందుకువచ్చింది. ఈ నేపథ్యంలో దీని సెన్సార్ సర్టిఫికెట్‌పై షాహిద్ కపూర్ మాట్లాడారు. ఇది కుటుంబకథా చిత్రమని దీనికి 'ఏ' సర్టిఫికెట్ ఎందుకు ఇచ్చారో అర్థం కాలేదని అన్నారు. సోషల్ విÖడియాలో అభిమానులతో ముచ్చటించిన ఆయన దీని గురించి మాట్లాడారు. 'ఈ సినిమాలో అభ్యంతరకరమైన, అసభ్య సన్నివేశాలు ఏవీ లేవు. సినిమా మొత్తంలో అలాంటిది ఒక్క సీన్ కూడా ఉండదు. అలాంటి చిత్రానికి 'ఏ' సర్టిఫికెట్ ఎందుకు ఇచ్చారో ఇప్పటికీ ఆలోచిస్తూనే ఉన్నాను. ఎంత ప్రయత్నం చేసినా నాకు అర్థం కావట్లేదు. ఇది ముగ్గురు వ్యక్తుల మధ్య జరిగే కథ. కుటుంబ సభ్యులందరితో కలిసి చూసే చిత్రం అని స్పష్టం చేశారు. ప్రేక్షకులు ఈ సినిమా చూసి థియేటర్ నుంచి నవ్వుతూ బయటకు వస్తారని ఆయన అన్నారు. భారీ అంచనాల మధ్య విడుదలైన ఈ సినిమా తొలిరోజు రూ.13 కోట్లు వసూలు చేసినట్లు చిత్రబృందం తెలిపింది. ఈ వీకెండ్ కలెక్షన్స్ పెరిగే అవకాశం ఉందని పేర్కొంది.



## ఫ్రెండ్స్ దర్శకుడు జేమ్స్ బరోస్ కన్నుమూత

హాలీవుడ్‌లో విషాదం నెలకొంది. ప్రపంచవ్యాప్తంగా విపరీతమైన ఆదరణ పొందిన 'ఫ్రెండ్స', 'చీర్స' వంటి ఐకానిక్ అమెరికన్ సిట్‌కామ్‌ల దర్శకుడు జేమ్స్ బరోస్ కన్నుమÖశారు. 85 ఏళ్ల బరోస్ శుక్రవారం రాత్రి నిద్రలోనే ప్రశాంతంగా తుదిశ్వాస విడిచినట్లు ఆయన కుటుంబ సభ్యులు ప్రకటించారు. ఈ విషాద వార్త తెలియగానే హాలీవుడ్ పరిశ్రమతో పాటు 'ఫ్రెండ్స' వెబ్ సిరీస్ నటీనటులు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తూ తమ ప్రియమైన దర్శకుడికి నివాళులర్పించారు. ఐదు దశాబ్దాలకు పైగా సాగిన తన కెరీర్‌లో జేమ్స్ బరోస్ దాదాపు 1000కి పైగా టెలివిజన్ ఎపిసోడ్‌లకు దర్శకత్వం వహించి రికార్డు సృష్టించారు. 'ఫ్రెండ్స'తో పాటు చీర్స్, ఫ్రేజియర్, విల్ అండ్ గ్రేస్, ది బిగ్ బ్యాంగ్ థియరీ, టూ అండ్ ఏ హాఫ్ మెన్ వంటి ప్రపంచ ప్రఖ్యాత కామెడీ షోలను ఆయన రూపొందించారు. తన అద్భుతమైన దర్శకత్వ ప్రతిభకు గానూ ఆయన ఏకంగా 11 ప్రైమ్‌టైమ్ ఎవిÖ్మ అవార్డులను గెలుచుకున్నారు. జేమ్స్ బరోస్ మరణంపై 'ఫ్రెండ్స' సిరీస్ నటులు డేవిడ్ శ్విమ్మర్, మాట్ లెబ్లాంక్, లిసా కుడ్రో సోషల్ విÖడియా వేదికగా స్పందించారు. 'జివిÖ్మ బరోస్ తాను పనిచేసిన ప్రతి నటుడిలోని ఉత్తమ ప్రతిభను బయటకు తీసేవారు. ఆయన కామెడీని మరింత నవ్వించేలా, ఎమోషన్‌ను మరింత హృదయానికి హత్తుకునేలా మార్చేవారు. ఆయన చూపించిన ఆప్యాయత మాకు ఒక కుటుంబంలాంటి సురక్షితమైన అనుభూతిని ఇచ్చింది' అని డేవిడ్ శ్విమ్మర్ భావోద్వేగంగా రాశారు.

**Owner, Editor, Printed & Published:** Gillala Buchi Reddy 12-114/1/85, Krishna Sai Nagar, Peerzadiguda, Medipally Mandal, Medchal-Malkajgiri District - 500098. Telangana. Printed at S.A Printers, D-No. 3-92 Shed No 2, Sy No 45 & 49, Sadasiv Nagar, Narapally Village, Ghatkasar Mandal, Medchal-Malkajgiri District, Telangana, -500098. **RNI NO TELTEL/2023/86487**, Cell: 8125972476. website: quicktodaynews.com, e-mail: quicktodaynews@gmail.com